RNI. TGTEL/25/A1665

నిత్యం నిఘా

తెలుగు దినపత్రిక

www.nityamnigha.com

RNI. TGTEL/25/A1665

నిత్యం నిఘా

తెలుగు దినపత్రిక

NITYAM NIGHA TELUGU DAILY

మూసివేయలేని కన్ను - నిత్యం నిఘా

Published From : Warangal

Circulated at : Telangana All Districts

వరంగల్ | సంపుటి 2 | సంచిక 99 | ఎడిటర్ - బూర నగేష్ గౌడ్ | ఆదివారం | 11.10.2026 | పేజీలు : 8

RNI. TGTEL/25/A1665

నిత్యం నిఘా

తెలుగు దినపత్రిక



బూర నగేష్ గౌడ్
ఎడిటర్

మండలాలవారీగా

విలేకరులు కావలెను

సీనియర్లకు ప్రాధాన్యత

ఐడి కార్డు, ట్యాగ్, లోగో, వెహికల్ స్టిక్కర్స్ ఇవ్వబడును

ఆసక్తి, అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు

94419 74025

మూసివేయలేని కన్ను - నిత్యం నిఘా



ఢిల్లీ నిరసనలపై కేంద్రం ఆంక్షలు.. సుప్రీంకోర్టు కీలక నిర్ణయం

- ఆదివారం ప్రత్యేకంగా సుప్రీంకోర్టు విచారణ
- మెట్రో మూసివేతపై కోర్టు ధిక్కరణ పిటిషన్
- ముగ్గురు ఉన్నతాధికారులపై చర్యలకు డిమాండ్
- నిరసనకారుల నిర్బంధంపైనా మరో పిటిషన్



2

తెలంగాణలో ఘనంగా ప్రారంభమైన బతుకమ్మ సంబరాలు

- తెలంగాణ వ్యాప్తంగా ఘనంగా ప్రారంభమైన బతుకమ్మ వేడుకలు
- ఎంగిలి పూల బతుకమ్మతో మొదలైన 9 రోజుల ఉత్సవాలు
- సంప్రదాయ వస్త్రాల్లో మహిళల కోలాటాలు, బతుకమ్మ పాటలు



2

రిగ్గింగ్ ఆధారాలుంటే చూపండి..

ఈసీకి మద్దతుగా మాజీ ఉన్నతాధికారుల ఘాటు లేఖ

- ఎన్నికల సంఘానికి మద్దతుగా 124 మంది మాజీ ఐఏఎస్, ఐఎఫ్ఎస్ అధికారులు
- రిగ్గింగ్ ఆరోపణలకు విశ్వసనీయమైన ఆధారాలు ఉండాలని స్పష్టీకరణ
- గతంలో బూత్ కబ్జాలు చూశాం, నేటి వ్యవస్థ పటిష్టంగా ఉందని వెల్లడి



2



ఎంత మంది పోలీసులనైనా మోహరించుకోండి..

ప్రధాని మోదీకి రాహుల్ సవాల్!

ప్రధాని మోదీ ప్రభుత్వానికి సవాల్ విసిరిన రాహుల్ గాంధీ

అరెస్టులకు, నిర్బంధాలకు భయపడబోమని స్పష్టీకరణ

మోదీ, అమిత్ షా, ఆరెస్సెస్ చీఫ్‌ల లక్షణం పిరికితనం అని వ్యాఖ్య

సీఈసీ రాజీనామా కోరుతూ ఢిల్లీలో విపక్షాల నిరసనల నేపథ్యంలో వ్యాఖ్యలు

రాజ్యాంగాన్ని కాపాడటమే తమ లక్ష్యమని వెల్లడి

నిత్యం నిఘా, హైదరాబాద్ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సవాల్ విసిరారు. ప్రభుత్వం ఎంతమంది పోలీసులనైనా మోహరించుకోవచ్చని, నేతలను, యువతను అరెస్టు చేసుకోవచ్చని, కానీ ప్రతిపక్షాల పోరాటం మాత్రం ఆగదని శనివారం స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా వీడియో సందేశాన్ని విడుదల చేశారు. గత దశాబ్ద కాలంగా తాను మోదీ, ఆరెస్సెస్‌లపై పోరాడుతున్నానని, వారి గురించి తనకు పూర్తిగా తెలుసని రాహుల్ అన్నారు. ప్రధాని మోదీ, కేంద్ర .....

మిగతా 2వ పేజీ లో..

కరువు ప్యాకేజి కింద 20 వేల కోట్లు ఇవ్వండి

- సీఎం రేవంత్ రెడ్డి

- ఎల్‌నినో ప్రభావంపై సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమీక్ష
- నీరు, విద్యుత్ సంక్షోభం రాకుండా సమగ్ర కార్యాచరణకు ఆదేశం
- అక్టోబర్ 12న అనధికారిక కేబినెట్ భేటీ ఏర్పాటు
- కరువు ప్యాకేజీ కింద కేంద్రం రూ.20,000 కోట్లు ఇవ్వాలని డిమాండ్



నిత్యం నిఘా, హైదరాబాద్ : ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొనే ప్రమాదం ఉందని, దీన్ని అధిగమించేందుకు వెంటనే ఒక సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వచ్చే ఏడాది జూన్ రుతుపవనాలు ప్రవేశించే వరకు సాగు, తాగునీరు, వ్యవసాయం, విద్యుత్ రంగాల్లో ఎదురయ్యే సవాళ్లను దృష్టిలో ఉంచుకొని ఈ ప్రణాళిక ఉండాలని స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన సీనియర్ అధికారులతో ఎల్‌నినో ప్రభావంపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఎల్‌నినో కారణంగా రాష్ట్రంలో తీవ్రమైన .....

2

సీఈసీ వివాదం: ప్రతిపక్షాల తీరుపై వెంకయ్యనాయుడు అసంతృప్తి

- 13 కోట్ల ఓట్ల తొలగింపు ఆరోపణలు అవాస్తవమన్న వెంకయ్యనాయుడు
- ఓడిపోతే ఈవీఎంలను నిందించడం హాస్యాస్పదమని వ్యాఖ్య
- ప్రతిపక్షాలు అతిగా ప్రవర్తిస్తున్నాయని విమర్శ



నిత్యం నిఘా, న్యూ ఢిల్లీ : చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు చేస్తున్న ఆందోళనలపై మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు స్పందించారు. విపక్షాలు అతిగా ప్రవర్తిస్తున్నాయని, రాజ్యాంగబద్ధ సంస్థలను రాజకీయ వివాదాల్లోకి లాగడం సరికాదని ఆయన హితవు పలికారు. దేశవ్యాప్తంగా 13 కోట్ల ఓట్లను తొలగించారంటూ వస్తున్న ఆరోపణలు కేవలం అపోహ మాత్రమేనని వెంకయ్యనాయుడు స్పష్టం చేశారు. నిరాధార ఆరోపణలతో సీఈసీ, ప్రధానమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేయడం సమంజసం కాదన్నారు. "రాజీనామా కోరడం తప్పు కాదు, కానీ రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్న వారిపై వ్యక్తిగత విమర్శలు చేయడం సరైన పద్ధతి కాదు" అని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల్లో గెలిస్తే తమ ఘనతగా చెప్పుకోవడం, ఓటమి పాలైతే ఈవీఎంలను నిందించడం కొన్ని పార్టీలకు అలవాటుగా మారిందని ఆయన వ్యాఖ్యానించారు. ఎన్నికల సంఘం ఒక స్వతంత్ర సంస్థ అని, దానిని వీధుల్లోకి లాగడం దేశ ప్రతిష్టకు మంచిది కాదని అన్నారు. ఎన్నికల సంఘం సభ్యులంతా ఐక్యంగా ఉన్నామని చెబుతున్నా, ప్రతిపక్షాలు ఎందుకు ఆందోళన చేస్తున్నాయో అర్థం కావడం లేదని వెంకయ్యనాయుడు అభిప్రాయ పడ్డారు.

ఢిల్లీలో సీజేపీ నిరసనకారులను తరలిస్తున్న బస్సుపై రాళ్ల దాడి



- దేశ రాజధానిలో 1000 మందికి పైగా ఆందోళనకారుల అరెస్ట్
- సీజేపీ వ్యవస్థాపకుడు, యూట్యూబర్ ధ్రువ్ రాలీ సహా పలువురి అదుపు
- సీఈసీకి వ్యతిరేకంగా సీజేపీ తలపెట్టిన ఆందోళన

2

బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మలేదు : మంత్రి పొంగులేటి

- గత ఏడాదితో పోలిస్తే రిజిస్ట్రేషన్ల ఆదాయం 21 శాతానికి పైగా పెరిగిందన్న పొంగులేటి
- ఇదే రేవంత్ రెడ్డి సమర్థ పాలనకు నిదర్శనమని వ్యాఖ్య
- పదేళ్ల బీఆర్ఎస్ పాలనలోని భూ అక్రమాలను వెలికితీస్తున్నామని వెల్లడి



2

కాంగ్రెస్ 'ఓటు చోరీ' ఆరోపణలను తిప్పికొట్టండి

- బీజేపీ శ్రేణులకు రాంచందర్ రావు పిలుపు

- ఎన్నికల కమిషన్ ప్రక్రియ పారదర్శకంగా జరిగిందన్న రాంచందర్ రావు
- వరుస ఓటములతోనే కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని విమర్శ
- రాజ్యాంగబద్ధ సంస్థలపై బుదర చల్లుతున్నారని మండిపాటు

నిత్యం నిఘా, హైదరాబాద్: ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (SIR) ప్రక్రియపై కాంగ్రెస్ చేస్తున్న 'ఓటు చోరీ' ఆరోపణలను క్షేత్రస్థాయిలో బలంగా తిప్పికొట్టాలని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగానే ఎన్నికల కమిషన్ (ఈసీ) పారదర్శకంగా ఓటర్ల జాబితాను సిద్ధం చేసిందని ఆయన స్పష్టం చేశారు. శనివారం హైదరాబాద్ ..



2

హైదరాబాద్ హైస్పీడ్ రైల్.. భూసేకరణపై కేంద్రం కీలక ప్రకటన



- భూసేకరణకు రాష్ట్రాలకు ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని వెల్లడి
- ప్రస్తుతం జరుగుతున్న భూసేకరణ చట్టవిరుద్ధమని స్పష్టీకరణ
- కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో కిషన్ రెడ్డి భేటీ అనంతరం ప్రకటన
- ప్రస్తుతం కేవలం అలైన్‌మెంట్ అధ్యయనాలు మాత్రమే జరుగుతున్నాయని వెల్లడి

2

నిత్యం నిఘా
తెలుగు దినపత్రిక

కరువు ప్యాకేజి కింద 20 వేల కోట్లు ఇవ్వండి

- సీఎం రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి.. సంక్షోభం తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు. నీటిని, విద్యుత్‌ను చాలా పొదుపుగా వాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం మార్కెట్లో విద్యుత్ అందుబాటులో లేదని, అందువల్ల విద్యుత్‌పై ఆధారపడిన పనులను తాత్కాలికంగా వాయిదా వేసుకోవడం మంచిదని సూచించారు. నీటి వృథాను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని, ఒక్క నీటిబొట్టు కూడా వృథా కాకుండా చూడాలని స్పష్టం చేశారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు మీడియా, సినిమా, సోషల్ మీడియా ద్వారా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావం, తీసుకోవాల్సిన చర్యలపై మరింత లోతుగా చర్చించేందుకు అక్టోబర్ 12న అనధికారిక మంత్రివర్గ సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. దీని తర్వాత రైతులతో కూడా సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు. దీర్ఘకాలిక ప్రణాళిక ఖరారు కోసం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కూడా ప్రభుత్వం యోచిస్తోంది. ఎల్‌నినో కారణంగా రాష్ట్రంలో సాధారణం కంటే 17 శాతం తక్కువ వర్షపాతం నమోదైందని, దాదాపు 235 మండలాల్లో కరవు ఛాయలు అలముకున్నాయని అధికారులు నివేదికల్లో పేర్కొన్నారు. ఇప్పటికే ఈ అంశంపై కేబినెట్ సబ్-కమిటీ ఒక కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసింది. కరవు ప్రభావిత మండలాలను ఆదుకునేందుకు రూ.20,000 కోట్ల ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించాలని కేంద్రాన్ని కోరుతూ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసిన విషయాన్ని అధికారులు గుర్తు చేశారు. అక్టోబర్ 12న జరిగే సమావేశంలో వ్యవసాయం, సాగు, తాగునీటి లభ్యత, విద్యుత్ డిమాండ్, తక్షణ ఉపశమన చర్యలపై రైతు సంఘాలు, నిపుణుల సలహాలు కూడా తీసుకోనున్నారు.

కాంగ్రెస్ 'ఓటు చోరీ' ఆరోపణలను తిప్పికొట్టండి

: బీజేపీ శ్రేణులకు రాంచందర్ రావు పిలుపు

మొదటిపేజీ తరువాయి.. లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ ముఖ్య నేతలు, మీడియా ప్యానలిస్టులతో జరిగిన సమావేశంలో రాంచందర్ రావు మాట్లాడారు. దొంగ ఓట్ల తొలగింపుపై కాంగ్రెస్ చేస్తున్న అసత్య ఆరోపణలను ఖండించారు. వరుస ఎన్నికల్లో ఓటమి పాలవుతున్న కాంగ్రెస్ పార్టీ, రాజ్యాంగబద్ధ సంస్థలపై బురదజల్లే ప్రయత్నం చేస్తోందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ చేపట్టిన 'ఓటు చోరీ' ప్రచారాన్ని ప్రజల్లో ఎండగట్టాలని, ప్రజాస్వామ్యంలో స్వచ్ఛమైన ఓటర్ల జాబితా వల్ల కలిగే ప్రయోజనాలను వివరించాలని ఆయన పార్టీ శ్రేణులకు సూచించారు. ఓటర్ల జాబితా నుంచి తమ మద్దతుదారుల పేర్లను అక్రమంగా తొలగిస్తున్నారని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్న నేపథ్యంలో రాంచందర్ రావు ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ అంశంపై కాంగ్రెస్ నేతలు ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాటు, జాతీయ స్థాయిలో రాష్ట్రపతిని కూడా కలిసి తమ వాదనలు వినిపించారు.

బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మలేదు

: మంత్రి పొంగులేటి

మొదటిపేజీ తరువాయి.. తెలంగాణలో భూముల విషయంలో బీఆర్ఎస్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు తిరస్కరించారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమర్థ పాలనపై విశ్వాసం ఉంచారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో భూములు, ఆస్తుల రిజిస్ట్రేషన్లు గణనీయంగా పెరగడమే ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఈ అంశంపై ఆయన 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందించారు. 2026-27 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి ఆగస్టు మధ్య కాలంలో వ్యవసాయ, వ్యవసాయేతర ఆస్తుల రిజిస్ట్రేషన్ల ద్వారా ప్రభుత్వ ఆదాయం భారీగా పెరిగిందని వివరించారు. గత ఏడాదితో పోలిస్తే స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఆదాయం 21.86 శాతం వృద్ధి చెందిందని తెలిపారు. ఈ గణాంకాలే ప్రభుత్వ పనితీరుకు, సీఎం రేవంత్ రెడ్డి పాలనా సామర్థ్యానికి నిదర్శనమని స్పష్టం చేశారు. రాజకీయ లబ్ధి కోసం భూములపై బీఆర్ఎస్ చేసిన అసత్య ప్రచారాలను, ఆరోపణలను ప్రజలు నమ్మలేదని పొంగులేటి అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో జరిగిన భూ అక్రమాలను తమ ప్రభుత్వం వెలికితీస్తోందని తెలిపారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపుతూ, ప్రజలకు వివాదరహిత భూములను అందించేందుకు కృషి చేస్తున్నామని ఆయన వివరించారు.

హైదరాబాద్ హైస్పీడ్ రైల్.. భూసేకరణపై కేంద్రం కీలక ప్రకటన

మొదటిపేజీ తరువాయి.. హైదరాబాద్ కేంద్రంగా నిర్మించ తలపెట్టిన మూడు హైస్పీడ్ రైల్ కారిడార్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఈ ప్రాజెక్టులకు సంబంధించి ప్రస్తుతం అలైన్‌మెంట్ అధ్యయనాలు మాత్రమే జరుగుతున్నాయని, భూసేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వాలకు ఎటువంటి ప్రతిపాదనలు పంపలేదని స్పష్టం చేసింది. ఈ దశలో హైస్పీడ్ రైల్ పేరుతో ఎవరైనా భూసేకరణకు పాల్పడితే అది చట్టవిరుద్ధం అవుతుందని స్పష్టం చేసింది. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి శనివారం ఢిల్లీలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సమావేశమయ్యారు. ఈ భేటీలో హైదరాబాద్-చెన్నై, హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-పుణె హైస్పీడ్ రైల్ కారిడార్ల పురోగతిపై చర్చించారు. సమావేశం అనంతరం ఈ వివరాలను కిషన్ రెడ్డి 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా పంచుకున్నారు. "రైల్వే మంత్రి స్పష్టం చేసిన దాని ప్రకారం.. సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలకు ఎటువంటి భూసేకరణ అభ్యర్థనలు పంపలేదు. ఈ దశలో హైస్పీడ్ రైల్ పేరుతో జరుగుతున్న ఏ భూసేకరణ అయినా చట్టవిరుద్ధం" అని కిషన్ రెడ్డి తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ప్రాజెక్టుల అలైన్‌మెంట్ ఖరారైన తర్వాతే ఆ వివరాలను రాష్ట్ర ప్రభుత్వాలతో, రైతులతో పంచుకోవడం జరుగుతుందని మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో రైల్ కారిడార్లతో పాటు ఇతర ప్రాజెక్టుల కోసం భూసేకరణ ప్రయత్నాలు చేస్తున్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో కేంద్రం చేసిన ఈ ప్రకటన ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రభుత్వ భూసేకరణ ప్రయత్నాలను కొందరు రైతులు వ్యతిరేకిస్తున్న తరుణంలో ఈ స్పష్టత రావడం గమనార్హం. మరోవైపు కిషన్ రెడ్డితో జరిగిన సమావేశంపై దక్షిణ మధ్య రైల్వే కూడా స్పందించింది. హైదరాబాద్‌ను మూడు ప్రధాన నగరాలతో అనుసంధానించే హైస్పీడ్ రైల్ కనెక్టివిటీకి సంబంధించిన ప్రతిపాదిత అలైన్‌మెంట్‌పై ఇరువురు మంత్రుల మధ్య ఉన్నత స్థాయి చర్చలు జరిగాయని సోషల్ మీడియాలో పేర్కొంది. ఇదిలా ఉండగా, భారతీయ రైల్వేలు 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను జూలై వరకు బడ్జెట్ కేటాయింపుల్లో రూ. 1.14 లక్షల కోట్లకు పైగా మూలధన వ్యయం చేసినట్లు ప్రభుత్వం గతంలో వెల్లడించింది. అలాగే, దేశీయ పరిజ్ఞానంతో రూపొందించిన 'కవచ్' ఆటోమేటిక్ ట్రైన్ ప్రొటెక్షన్ (ఏటీపీ) వ్యవస్థను 2,633 రూట్ కిలోమీటర్ల మేర ఏర్పాటు చేసినట్లు రైల్వే మంత్రి లోక్‌సభలో తెలిపారు.

ఎంత మంది పోలీసులనైనా మోహరించుకోండి..

ప్రధాని మోదీకి రాహుల్ సవాల్!

మొదటిపేజీ తరువాయి..

హోంమంత్రి అమిత్ షా, ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తో సహా పలువురి పేర్లను ప్రస్తావిస్తూ.. వారి ప్రధాన లక్షణం పిరికితనమని ఆరోపించారు. వారి చుట్టూ ఉచ్చు బిగుస్తోందని, అందుకే వారు భయపడుతున్నారని వ్యాఖ్యానించారు. "మోదీ గారూ.. మీకు నచ్చింది చేసుకోండి. 10 వేలు, 20 వేలు, 50 వేల మంది పోలీసులను పిలవండి. మా నేతలందరినీ, యువతను, మమ్మల్ని అరెస్ట్ చేయండి. కానీ మేం మిమ్మల్ని చుట్టుముడుతున్నాం. వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు" అని రాహుల్ గాంధీ తన వీడియోలో ఘాటుగా హెచ్చరించారు. తమ వద్ద అవసరమైన సమాచారం ఉందని, రాజ్యాంగాన్ని, ప్రజల గొంతుకను కాపాడటమే తమ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. గడిచిన 10-15 ఏళ్లలో జరిగిన అన్యాయాలు పునరావృతం కాకుండా చూస్తామన్నారు. దేశ యువత ధైర్యాన్ని చూసి గర్వపడుతున్నానని, నిరసనలు కొనసాగించాలని వారికి పిలుపునిచ్చారు. ఎలక్టోరల్ రోల్స్ ప్రత్యేక సవరణలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ విపక్షాలు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన చేపట్టాలని నిర్ణయించాయి. అయితే, శాంతిభద్రతల కారణాలను చూపుతూ ఢిల్లీ పోలీసులు ఈ ప్రదర్శనకు అనుమతి నిరాకరించారు. నిరసన స్థలానికి చేరుకోవడానికి ప్రయత్నించిన పలువురిని అదుపులోకి తీసుకుని, భారీగా పోలీసులను మోహరించారు. ఈ నేపథ్యంలోనే రాహుల్ గాంధీ పై వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఎన్నికల అంశాలపై కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా ప్రతిపక్షాలు సాగిస్తున్న పోరాటంలో భాగంగానే రాహుల్ ఈ ప్రకటన చేశారు.

ఢిల్లీ నిరసనలపై కేంద్రం ఆంక్షలు.. సుప్రీంకోర్టు కీలక నిర్ణయం

మొదటిపేజీ తరువాయి..

ఢిల్లీలో నిరసనల నేపథ్యంలో మెట్రో స్టేషన్ల మూసివేత, రైళ్ల రద్దుపై సుప్రీంకోర్టు కీలకంగా స్పందించింది. ఈ నెల 9న ఇచ్చిన ఆదేశాలను అధికారులు ఉల్లంఘించారంటూ దాఖలైన పిటిషన్‌పై ఆదివారం ప్రత్యేకంగా విచారణ చేపట్టనుంది. నిరసనల సమయంలో ప్రజా రవాణాను పూర్తిగా నిలిపివేయకూడదని కోర్టు స్పష్టం చేసినప్పటికీ.. ఆంక్షలు కొనసాగించారన్నది పిటిషనర్ ఆరోపణ. జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చి, జస్టిస్ వి.మోహనతో కూడిన ప్రత్యేక ధర్మాసనం ఈ కేసును విచారించనుంది. న్యాయవాది శైలేంద్ర మణి త్రిపాఠి దాఖలు చేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్‌తో పాటు, నిరసనల సమయంలో పలువురిని నిర్బంధించడాన్ని సవాలు చేస్తూ దాఖలైన మరో పిటిషన్‌నూ ధర్మాసనం పరిశీలించనుంది. ఢిల్లీలో శనివారం జరిగిన నిరసనల సందర్భంగా ప్రతిపక్ష నేతలను ముందస్తుగా నిర్బంధించడాన్ని సవాలు చేస్తూ తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ, సీనియర్ న్యాయవాది మేనకా గురుస్వామి హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. నలుగురు మాజీ ముఖ్యమంత్రులు సహా ప్రతిపక్ష నేతలను నిర్బంధించడంపై ఆమె అభ్యంతరం వ్యక్తం చేశారు. శాంతియుతంగా నిరసన తెలిపే ప్రాథమిక హక్కును అణచివేయడానికి ముందస్తు నిర్బంధాన్ని ఉపయోగించకూడదని ఆమె వాదించారు. నిరసనకారులను రోడ్లపై నుంచి, ప్రతిపక్ష నేతలను వారి ఇళ్ల నుంచి పోలీసులు తీసుకెళ్లడంపైనా ప్రశ్నించారు. కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్, ఢిల్లీ పోలీస్ కమిషనర్ అనురాగ్ కుమార్, ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ (డీఎంఆర్‌సీ) ఛైర్‌పర్సన్ డి.థారాపై కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకోవాలని త్రిపాఠి కోరారు. సుప్రీంకోర్టు ఆదేశాలను ఉద్దేశపూర్వకంగా పట్టించుకోలేదని ఆరోపించారు. మెట్రో స్టేషన్ల మూసివేత, రైళ్ల రద్దు కారణంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని పిటిషన్‌లో పేర్కొన్నారు. అయితే, ఈ ఆరోపణలపై కోర్టు ఇంకా ఎలాంటి తుది నిర్ణయం తీసుకోలేదు. ఢిల్లీలో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టనున్న నేపథ్యంలో 57 మెట్రో స్టేషన్లను మూసివేయాలని ఢిల్లీ పోలీసులు సూచిం చారు. న్యూఢిల్లీ, హజ్రత్ నిజాముద్దీన్ రైల్వే స్టేషన్లకు వచ్చే మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్లపైనా ఆంక్షలు విధించారు. ఆ తర్వాత డీఎంఆర్‌సీ మూసివేతల సంఖ్యను 45కి తగ్గించింది. ఈ ఆంక్షలపై విచారణ సందర్భంగా ప్రజా రవాణాను పూర్తిగా నిలిపివేయడం సరికాదని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. భద్రతా అవసరాలను దృష్టిలో పెట్టుకుని సేవలను నియంత్రించవచ్చని, కానీ పూర్తిగా నిషేధించకూడదని స్పష్టం చేసింది. ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా ముందుగానే ట్రాఫిక్ సూచనలు ఇవ్వాలని, శాంతియుత నిరసనలకు తగిన సౌకర్యాలున్న ప్రత్యామ్నాయ ప్రాంతాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించింది. ఆ ఆదేశాలు అమలయ్యాయా లేదా అన్నది ఆదివారం విచారణలో కీలకంగా మారనుంది.

తెలంగాణలో ఘనంగా ప్రారంభమైన బతుకమ్మ సంబరాలు

మొదటిపేజీ తరువాయి.. తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ ఉత్సవాలు శనివారం రాష్ట్ర వ్యాప్తంగా అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. తెలంగాణ సాంస్కృతిక అస్తిత్వానికి, ప్రకృతితో ఉన్న అనుబంధానికి ప్రతీకగా నిలిచే ఈ పూల పండుగ తొమ్మిది రోజుల పాటు కొనసాగనుంది. రాష్ట్రవ్యాప్తంగా మహిళలు, యువతులు ఈ వేడుకల్లో ఉత్సాహం గా పాల్గొంటున్నారు. సంప్రదాయ వస్త్రాలు ధరిం చిన మహిళలు, తీరొక్క పూలతో అందంగా పేర్చి న బతుకమ్మలను తీసుకుని ఆలయాలు, సామూహిక ప్రదేశాలకు తరలివచ్చారు. గౌరమ్మకు ప్రత్యేక పూజలు చేసి, బతుకమ్మల చుట్టూ తిరుగు తూ పాటలు పాడుతూ, చప్పట్లతో సందడి చేశా రు. చారిత్రక హనుమకొండలోని వెయ్యి స్తంభాల గుడిలో వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి, శిల్పారామం లోనూ ఉత్సవాలు నిర్వహించారు. ఎంగిలి పూల బతుకమ్మతో ప్రారంభమైన ఈ ఉత్సవాలు, అక్టో బర్ 18న జరిగే సద్దుల బతుకమ్మతో ముగు స్తాయి. అక్టోబర్ 20న దసరా పండుగ జరగనుం ది. తొమ్మిది రోజుల పాటు జరిగే ఈ వేడుకల్లో ఒక్కో రోజుకు ఒక్కో ప్రత్యేకత, నైవేద్యం ఉంటుం ది. ఈ ఉత్సవాల కోసం తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత ఏర్పాట్లు చేసింది. ప్రధాన కూడళ్లను, ప్రభుత్వ కార్యాలయాలను ప్రత్యేక విద్యుత్ దీపాలతో అలంకరించింది. అక్టోబర్ 18 న హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్‌పై ప్రధాన సద్దుల బతుకమ్మ కార్యక్రమాన్ని నిర్వహించనున్నా రు. సచివాలయం సమీపంలోని అమర వీరుల స్తూపం నుంచి మహిళలు బతుకమ్మలతో ఊరేగింపుగా బయలుదేరి, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఘాట్ల వద్ద నిమజ్జనం చేస్తారు. ఈ కార్యక్రమానికి భారీగా తరలివచ్చే ప్రజల కోసం ట్రాఫిక్ మళ్లింపు, బారికేడ్ల ఏర్పాటు వంటి పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, గ్రామాలు, పట్టణాల్లోని పాఠశాలల్లోనూ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి.

రిగ్గింగ్ ఆధారాలుంటే చూపండి..

- ఈసీకి మద్దతుగా మాజీ ఉన్నతాధికారుల ఘాటు లేఖ

మొదటిపేజీ తరువాయి.. భారత ఎన్నికల సంఘం (ఈసీఐ), ఎన్నికల ప్రక్రియలపై ప్రతిపక్షాలు చేస్తున్న 'రిగ్గింగ్' ఆరోపణలపై 124 మంది విశ్రాంత ఐఏఎస్, ఐఎఫ్ఎస్ అధికారులు తీవ్రంగా స్పందించారు. ఎన్నికల సంఘాన్ని సమర్థిస్తూ, భారత పౌరులను ఉద్దేశించి వారు బహిరంగ లేఖ రాశారు. ఎన్నికల అక్రమాలపై చేసే ఆరోపణలకు కచ్చితమైన ఆధారాలు ఉండాలని, నిరాధార ఆరోపణలతో ప్రజాస్వామ్య సంస్థలపై ప్రజల నమ్మకాన్ని దెబ్బతీయవద్దని హితవు పలికారు. 'ఓట్ల చోరీ' జరుగుతోందంటూ ప్రతిపక్షాలు దేశవ్యాప్తంగా నిరసనలు చేపడుతున్న తరుణంలో ఈ లేఖ ప్రాధాన్యం సంతరించుకుంది. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌కు వ్యతిరేకంగా ఢిల్లీలో శనివారం జరిగిన ఆందోళనల్లో పాల్గొనేందుకు ప్రయత్నించిన నలుగురు మాజీ ముఖ్యమంత్రులు మమతా బెనర్జీ, అరవింద్ కేజ్రీవాల్, పినరయి విజయన్, మాణిక్ సర్కార్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మాజీ అధికారులు స్పందిస్తూ, "మేం ఏ రాజకీయ పార్టీకి చెందినవాళ్లం కాదు. దశాబ్దాల పాటు మా సర్వీసులో ఎన్నికల నిర్వహణను దగ్గరుండి చూశాం. ఓటర్ల జాబితా రూపకల్పన నుంచి ఈవీఎంలను భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్‌ల వరకు క్షేత్ర స్థాయిలో పనిచేశాం. ఎటువంటి ఆధారాలు లేకుండా 'రిగ్గింగ్' అనే పదాన్ని ఎన్నికలపై విసరడం మనందరి ప్రజాస్వామిక విశ్వాసాన్ని గాయపరుస్తుంది," అని లేఖలో పేర్కొన్నారు. గతంలోని పరిస్థితులను గుర్తుచేస్తూ, "రిగ్గింగ్ ఎన్నికలు ఎలా ఉంటాయో మాకు బాగా తెలుసు. ఒకప్పుడు సినిమాల్లో చూపించినట్లు బూత్‌ల వద్ద కత్తులు, బాహుబలుల దౌర్జన్యాలు, బ్యాలెట్ బాక్సులను ఎత్తుకెళ్లడం వంటివి చూశాం. బూత్ కబ్జాలు సర్వసాధారణం కావడంతో 1989లో పార్లమెంట్ దీన్ని తీవ్రమైన నేరంగా ప్రకటించింది" అని వివరించారు. నేటి ఎన్నికల వ్యవస్థ పటిష్ఠతకు 2025 బిహార్ అసెంబ్లీ ఎన్నికలే నిదర్శనమని వారు తెలిపారు. "ఒకప్పుడు బూత్ కబ్జాలకు మారుపేరైన బిహార్‌లో 2025 ఎన్నికల్లో ఒక్కచోట కూడా రీ-పోలింగ్ జరగలేదు. ఇది ఆ రాష్ట్ర చరిత్రలోనే ప్రథమం. 1951 తర్వాత అత్యధిక ఓటింగ్ శాతం నమోదైంది. మహిళలు రికార్డు స్థాయిలో ఓటేశారు. ఇది అధికారులు సాధువులుగా మారడం వల్ల జరగలేదు. ఈసీ రూపొందించిన పటిష్ఠ వ్యవస్థ వల్లే సాధ్యమైంది" అని ప్రశంసించారు. ప్రస్తుత ప్రక్రియలో ప్రతి బూత్‌లోనూ అభ్యర్థుల ఏజెంట్లు ఉంటారని, పోలైన ఓట్లపై సంతకాలు చేసి పత్రాలు తీసుకుంటారని, ఏజెంట్ల సంతకాలతోనే మెషీన్లను సీల్ చేసి, స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరుస్తారని వివరించారు. రిగ్గింగ్ జరగాలంటే వివిధ రాజకీయ పార్టీల ప్రభుత్వాలకు చెందిన వేలాది మంది అధికారులతో పాటు, ఓడిపోయిన పార్టీల ఏజెంట్లు కూడా మౌనంగా ఉండాలని, అంత పెద్ద కుట్ర ఎప్పటికీ సాధ్యం కాదని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలను ఉద్దేశించి "మీరు రిగ్గింగ్ జరిగిందని ఆరోపిస్తున్న వ్యవస్థే మీకు గతంలో విజయాలను అందించిందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. మీరు వ్యవస్థను అనుమానిస్తున్నారా? కేవలం ఫలితాన్ని మాత్రమేనా? ప్రజలచే తిరస్కరణకు గురైన తర్వాత నిరాధార ఆరోపణలతో ప్రజలను రెచ్చగొట్టడం ద్వారా తమ ఉనికిని కాపాడుకోవాలని చూడటం సరికాదు" అని వారు ఘాటుగా విమర్శించారు.

ఢిల్లీలో సీజేపీ నిరసనకారులను తరలిస్తున్న బస్సుపై రాళ్ల దాడి

మొదటిపేజీ తరువాయి.. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) తలపెట్టిన నిరసన కార్యక్రమం ఢిల్లీలో తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. నిరసనలో పా ల్గొనేందుకు వస్తున్న ఆందోళనకారులను పోలీసులు ఎక్కడికక్కడ అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమం లో అరెస్ట్ చేసిన నిరసనకారులను తరలిస్తున్న బస్సు పై జన్‌దేవాలన్ ప్రాంతంలో కొందరు రాళ్ల దాడికి పాల్పడటం కలకలం రేపింది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, అదుపులోకి తీసుకున్న కొందరు కార్యకర్తలను పోలీసులు బస్సులో తరలిస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ సమయంలో కొందరు నిరసనకారులు పోలీసుల కస్టడీ నుంచి తప్పించుకోవడానికి ప్రయత్నించడమే కాకుండా, బస్సును ధ్వంసం చేసేందుకు కూడా యత్నించారు. అయితే, పోలీసులు వారిని వెంటనే నియంత్రించి, నిర్దేశిత ప్రాంతానికి తరలించారు. ఈ ఘటనతో జన్‌దేవా లన్ పరిసరాల్లో భద్రతను కట్టుదిట్టం చేసి, భారీగా ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. సీజేపీ పిలుపు మేరకు జంతర్ మంతర్ వద్దకు చేరుకుంటున్న నిరసనకారులను పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో శని వారం దేశ రాజధాని వ్యాప్తంగా 1,000 మందికి పైగా ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. మరోవైపు, నిరసనకు ముందే సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ డిప్కే, అధికార ప్రతినిధులు సౌరవ్ దాస్, అశుతోష్ రాంకాలను ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రముఖ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్, యూట్యూబర్ ధ్రువ్ రాఠీని కూడా గురుగ్రామ్‌లోని ఆయన నివాసంలో అరెస్ట్ చేశారు. సుమారు 50 మంది పోలీసులు మఫ్టీలో వచ్చి ఉదయం 8 గంటలకు అతడిని అదుపులోకి తీసుకున్నట్లు సీజేపీ తన 'ఎక్స్' ఖాతాలో పేర్కొంది. గతంలో నిర్వహించిన నిరసనల సందర్భంగా చట్టపరమైన ఆదేశాలను, ఇచ్చిన హామీలను సీజేపీ నిర్వాహకులు పాటించనందున, ఈసారి నిరసనకు అనుమతి నిరాకరించినట్లు పోలీసులు శుక్రవారమే స్పష్టం చేశారు. ప్రస్తుతం ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో భారీ పోలీసు బందోబస్తు కొనసాగుతోంది.

నిత్యం నిఘా
తెలుగు దినపత్రిక

తాడ్వాయిలో ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనపై పోలీసుల నిఘా

- **అధిక వెలుతురు లైట్ల తొలగింపు.. మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు**
- **లారీలు, ఇసుక లారీల డ్రైవర్లకు పోలీసుల హెచ్చరిక**



ములుగు జిల్లా/తాడ్వాయి,అక్టోబర్10(నిత్యం నిఘా ప్రతినిధి): తాడ్వాయి మండల పరిధిలో లారీలు, ఇసుక లారీల రాకపోకలు పెరగడంతో రహదారిపై ప్రజలు, ఇతర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా కొన్ని లారీలకు అమర్చిన అధిక వెలుతురు ప్రసరించే ఎల్ఈడీ దీపాల కారణంగా ఎదురుగా వచ్చే వాహనాలు సరిగ్గా కనిపించక ప్రమాదాలు జరిగే ప్రమాదం నెలకొంటోంది. మరోవైపు మద్యం సేవించి వాహనాలు నడపడం కూడా రహదారి భద్రతకు ముప్పుగా మారుతోంది. ఈ పరిస్థితుల నేపథ్యంలో తాడ్వాయి పోలీసులు అప్రమత్తమయ్యారు. వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలకు అమర్చిన అధిక వెలుతురు దీపాలను తొలగిస్తూ, డ్రైవర్లకు రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తున్నారు. లారీలు, ఇసుక లారీల యజమానులు, డ్రైవర్లు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పోలీసులు సూచిస్తున్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ఎదురుగా వచ్చే వాహనదారులకు ఇబ్బంది కలిగించేలా అధిక వెలుతురు దీపాలను అమర్చవద్దని హెచ్చరిస్తున్నారు. నిబంధనలను ఉల్లంఘించినా, చట్టవిరుద్ధమైన చర్యలకు పాల్పడినా సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేస్తున్నారు.

అన్నారం షరీఫ్‌లో ఘనంగా బతుకమ్మ విగ్రహాల ప్రారంభోత్సవం

- **గ్రామపంచాయతీ నిధులతో నూతన విగ్రహాల ఏర్పాటు.. ప్రారంభోత్సవంలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు**



పర్వతగిరి, అక్టోబర్ 10 (నిత్యం నిఘా ప్రతినిధి): వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ గ్రామంలో బతుకమ్మ పండుగను పురస్కరించుకొని నూతనంగా ఏర్పాటు చేసిన బతుకమ్మ విగ్రహాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ నిధులతో నిర్మించిన ఈ విగ్రహాలను బతుకమ్మ పండుగ తొలిరోజు సందర్భంగా గ్రామ సర్పంచ్ గాడిపెల్లి మహేందర్, ఉప సర్పంచ్ గొడుగు ఏకాంత, పంచాయతీ కార్యదర్శి నిమ్మల రాజు, గ్రామ పంచాయతీ అధికారి రాజు తదితరులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సూర మంగమ్మ, సాయి మల్లు, గాడిపెల్లి రాజబాబు, ముంజంపల్లి నాగరాజు, రాపోలు అనిత, రవీందర్, కొండేటి కొమరమ్మ, రామచందర్, హస్తం రాధిక, సుధాకర్, పవన్ కళ్యాణ్, బత్తిని జలంధర్, భాషాబోయిన రామకృష్ణ, మార్కెట్ డైరెక్టర్ గొడుగు బిక్షపతి, మోటపోతుల సారంగపాణి, ఈరగాని సాంబయ్య, చెడుపాక ప్రభాకర్, మునుకుంట్ల బాబు, ఎస్.కె. మైబల్లి తదితరులు పాల్గొన్నారు.అలాగే యువజన సంఘాల నాయకులు గుండెపోయిన మహేందర్, బాల్య కాంతయ్య, పృథ్వీరాజ్, గొల్లపల్లి సంతోష్ కుమార్, గొల్లపల్లి మహేందర్, జడల కృష్ణ, బుర్ర యాకయ్య, ఇరగని అఖిల్, సముద్రాల మైసయ్య, భాషాబోయిన యాకయ్య, గడ్డం ఏకాంబరం, పోడేటి దయాకర్, పెండ్యాల దయాకర్, ఆశా కార్యకర్త సుజాతతో పాటు గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, వివిధ వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

దాండియా, బతుకమ్మ వేడుకల్లో ఇతర మతస్తులకు అనుమతి ఇవ్వొద్దు!

- **హిందూ సంప్రదాయాలు, ఆచారాలను కాపాడాలి: హిందూ వాహిని రాష్ట్ర సమన్వయకర్త రూపిరెడ్డి సూర్యప్రకాష్‌రెడ్డి**
- **మహిళల భద్రతకు నిర్వాహకులే బాధ్యత వహించాలి**



హనుమకొండ,అక్టోబర్10(నిత్యం నిఘా ప్రతినిధి): దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించే దాండియా కార్యక్రమాలు, బతుకమ్మ వేడుకలను హిందూ సంప్రదాయాలు, ఆచారాలకు అనుగుణంగా నిర్వహించాలని హిందూ వాహిని రాష్ట్ర సమన్వయకర్త రూపిరెడ్డి సూర్యప్రకాష్‌రెడ్డి కోరారు. హనుమకొండలో దేవీ నవరాత్రి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దాండియా కార్యక్రమాలు, బతుకమ్మ వేడుకల్లో ఇతర మతస్తులను అనుమతించ కూడదని ఆయన నిర్వాహకులకు సూచించారు. హిందూ పండుగల పవిత్రతను, సంప్రదాయాలను కాపాడేలా ఉత్సవాలను నిర్వహించాలని కోరారు. మహిళల భద్రత విషయంలో నిర్వాహకులు పూర్తి బాధ్యత తీసుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా తగిన భద్రతా చర్యలు చేపట్టాలని అన్నారు. దాండియా కార్యక్రమాల వద్ద తమ కార్యకర్తలు హాజరై పర్యవేక్షిస్తారని వెల్లడించారు. అనంతరం దేవీ నవరాత్రి ఉత్సవ సమితి అధ్యక్షుడు సౌమిత్రి లక్ష్మీనాచార్యులు మాట్లాడుతూ.. పూలను సైతం దైవస్వరూపంగా భావించి పూజించే గొప్ప సంప్రదాయం హిందూ ధర్మంలో ఉందన్నారు. నవరాత్రి ఉత్సవాలను సంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో రామ్ శర్మ, సూర్య రెడ్డి, కొమ్ము పవన్ కుమార్, అక్కల రాకేష్ వర్మ, అంకం రాజు, ఉదయ్ రాజ్ మౌర్య, అడ్డగట్ల శివనయన్, జాదవ్ శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ బీసీ ప్రజా సంఘం నూతన రాష్ట్ర కమిటీ ఏర్పాటు

- **వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడిగా నాయిని భరత్ ఏకగ్రీవ ఎన్నిక**
- **బీసీల సమస్యల పరిష్కారం కోసం పూర్తిస్థాయిలో ఉద్యమిస్తాం**





వరంగల్, అక్టోబర్10(నిత్యం నిఘా ప్రతినిధి): తెలంగాణ బీసీ ప్రజా సంఘం నూతన రాష్ట్ర కమిటీని ఏర్పాటు చేశారు. సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడిగా నాయిని భరత్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్రస్థాయిలో వివిధ బాధ్యతలను తొమ్మిది మందికి అప్పగిస్తూ నూతన కమిటీని ప్రకటించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా వాసం సాంబయ్య, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడిగా బండారి దేవేందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వాసం సురేష్, రాష్ట్ర కార్యదర్శులుగా ఆకుతోట చంద్రమౌళి, పాల రంజిత్, ఎల్లబోయిన సోమేశ్ యాదవ్‌లను నియమించారు. రాష్ట్ర మహిళా విభాగం కార్యనిర్వాహక నిర్వాహకురాలిగా చిత్తారి రజిత, రాష్ట్ర మహిళా విభాగం కార్యనిర్వాహక కార్యదర్శిగా తోట సాగరిక, వరంగల్ జిల్లా మహిళా విభాగం కార్యనిర్వాహక కన్వీనర్‌గా మంచాల పద్మను నియమించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ.. బీసీ సంఘాల సమస్యల పరిష్కారం, బీసీల హక్కుల సాధన కోసం తెలంగాణ బీసీ ప్రజా సంఘం పూర్తిస్థాయిలో ఉద్యమిస్తుందని తెలిపారు. బీసీల అభ్యున్నతికి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

బైక్‌ను ఢీకొట్టిన టిప్పర్.. యువకుడికి తీవ్ర గాయాలు

- **ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కాలు.. భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు**



దుమ్ముగూడెం, అక్టోబర్ 10 (నిత్యం నిఘా ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం ఆంధ్రకేసరి నగర్ శివారులో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎదురుగా వేగంగా వచ్చిన టిప్పర్ బైక్‌ను ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో శ్రీనగర్ కాలనీకి చెందిన పొదుతూరి నవీన్ (32) తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాదంలో అతడి ఒక కాలు నుజ్జునుజ్జయి, తీవ్ర రక్తస్రావమైంది. రోడ్డుపై గాయాలతో పడి ఉన్న నవీన్‌ను గుర్తించిన స్థానికులు వెంటనే ములకపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం అంబులెన్స్‌లో భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం నవీన్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం

హనుమకొండలో ఉద్రిక్తత.. కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

- **ఉమ్మడి వరంగల్ జిల్లా విభజనపై కాంగ్రెస్ శ్రేణుల నిరసన**
- **అశోక్ జంక్షన్‌లో ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆందోళన**



హనుమకొండ, అక్టోబర్10 (నిత్యం నిఘా ప్రతినిధి): ఉమ్మడి వరంగల్ జిల్లాను ఆరు జిల్లాలుగా విభజించడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హనుమకొండలో ఆందోళన చేపట్టారు. అశోక్ జంక్షన్‌లో ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కేసీఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. చారిత్రక ప్రాధాన్యం కలిగిన వరంగల్ నగరాన్ని జిల్లాల విభజన పేరుతో విడదీయడం వల్ల ప్రాంత అభివృద్ధికి నష్టం జరిగిందని ఆరోపించారు. గత పదేళ్లలో ఉమ్మడి వరంగల్ జిల్లా విభజనతో పరిపాలనాపరమైన ఇబ్బందులు తలెత్తడంతో పాటు ఆర్థిక, అభివృద్ధి రంగాల్లో ఈ ప్రాంతం వెనుకబడిందని విమర్శించారు. రాజకీయ ప్రయోజనాల కోసమే అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని ఆరోపించారు. ఉమ్మడి జిల్లా ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా వ్యవహరించిన గత ప్రభుత్వ తీరును ప్రజలు ఎప్పటికీ క్షమించబోరని నాయకులు హెచ్చరించారు. ఆందోళనలో పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు పెద్దఎత్తున నినాదాలు చేయడంతో అశోక్ జంక్షన్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పరిస్థితిని అదుపులో ఉంచేందుకు పోలీసులు అక్కడ మోహరించారు.

యూనియన్ ఎన్నికల్లో విజయం.. మంథని డిపో వద్ద సంబరాలు

- **ఏ రాజకీయ పార్టీకి అనుకూలం కాదు.. వ్యతిరేకం కాదు**
- **తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దు: తెలంగాణ మజ్దూర్ యూనియన్ నాయకులు**



పెద్దపల్లి జిల్లా / మంథని, అక్టోబర్ 10 (నిత్యం నిఘా ప్రతినిధి): ఆర్టీసీ యూనియన్ ఎన్నికల్లో రాష్ట్ర, రీజియన్ స్థాయిలో గుర్తింపు సాధించడంతో ఎంప్లాయిస్ యూనియన్, తెలంగాణ మజ్దూర్ యూనియన్ నాయకులు మంథని డిపో గేటు వద్ద విజయోత్సవాలు నిర్వహించారు. బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచుకుని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ మజ్దూర్ యూనియన్ మంథని డిపో కార్యదర్శి కేకే రెడ్డి మాట్లాడుతూ.. తమ యూనియన్ టీఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తోందంటూ కొందరు నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ మజ్దూర్ యూనియన్ ఏ రాజకీయ పార్టీకి అనుకూలం కాదని, వ్యతిరేకం కూడా కాదని స్పష్టం చేశారు. స్వతంత్రంగా ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించామని తెలిపారు. యూనియన్ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా తప్పుడు ప్రచారం చేయవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి గంధం రమేష్, తెలంగాణ మజ్దూర్ యూనియన్ అధ్యక్షుడు శేఖర్, ఏ. రమేష్, ఐలయ్య, సత్యం, మునీర్, దేవేందర్, లక్ష్మణ్‌తో పాటు గ్యాంగ్‌మేజీ కార్మికులు కృష్ణ, శ్రీనివాస్, మెకానిక్ విజయ్, సలీం, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సౌలభ్యం కోసమే 33 జిల్లాల ఏర్పాటు : మరుపల్ల రవి

- కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం.. బీఆర్ఎస్ శ్రేణుల సంబరాలు



హనుమకొండ, అక్టోబర్ 10 (నిత్యం నిఘా ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో పరిపాలనా సౌలభ్యం కోసం 33 జిల్లాలను ఏర్పాటు చేసిన మాజీ ముఖ్యమంత్రి, ఉద్యమ నేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కృషిని ప్రజలు ఎన్నటికీ మర్చిపోరని 40వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పిలుపు మేరకు అక్టోబర్ 10న చెట్లోళ్ల గడ్డ వద్ద కేసీఆర్ చిత్రపటానికి ఆయన క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మరుపల్ల రవి మాట్లాడుతూ.. గతంలో జిల్లాల పరిధి విస్తారంగా ఉండటంతో ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు అనేక ఇబ్బందులు ఎదుర్కొనే వారని తెలిపారు. ప్రజల ఇబ్బందులను గుర్తించిన అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో 33 జిల్లాలను ఏర్పాటు చేయడంతోపాటు ప్రతి జిల్లాలో కలెక్టరేట్ భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. దీంతో ప్రజలకు పరిపాలనా సేవలు మరింత చేరువయ్యాయని అన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని, తిరిగి కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని మరుపల్ల రవి వ్యాఖ్యానించారు. యువత కేటీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్‌లో పనిచేసేందుకు ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. ఇటీవల జరిగిన ఆర్టీసీ కార్మిక సంఘాల ఎన్నికల్లో అధికార పార్టీ మద్దతు ఉన్న అభ్యర్థులు ఓటమి పాలవడం, బీఆర్ఎస్ మద్దతున్న సంఘాలు విజయం సాధించడం కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఆదరణ తగ్గుతోందనడానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వసం కుమార్, మరుపల్ల గౌతం, పోలెపాక రాజన్‌బాబు, శెట్టి మోహన్, అంకం దేవానంద్, కళ్యాణపు వెంకటేశ్వర్లు, భౌరిశెట్టి సదానందం, కెంచ ఆనంద్, మాటేటి శ్యామ్, టమ్‌టమ్ నరసింహ, కుండె సదానందం, చింతపట్ల ప్రశాంత్, నామాల రాజు, అన్న శ్రీనివాస్, యాకూబ్ పాషా, పోలేపాక మల్లేశం, దాసరి నాగరాజు, నరిగె సదానందం, కొలుపుల కోటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మహంకాళి వీధిలో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

- ఆటపాటలతో అలరించిన ఆడపడుచులు.. మహంకాళి ఆలయ ఆవరణలో పండుగ సందడి





వరంగల్ తూర్పు, అక్టోబర్ 10 (నిత్యం నిఘా ప్రతినిధి): వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 42వ డివిజన్ మహంకాళి వీధిలో బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహంకాళి ఆలయ ఆవరణలో ఆడపడుచులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూలతో బతుకమ్మలను పేర్చి, ఆటపాటలతో సంబరాలు చేసుకున్నారు. సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, బతుకమ్మల చుట్టూ తిరుగుతూ ఉత్సాహంగా పండుగను జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, సామాజిక ఐక్యతకు ప్రతిబింబమని మహిళలు పేర్కొన్నారు. పువ్వులనే దేవతగా భావించి ప్రకృతిని ఆరాధించడం బతుకమ్మ పండుగ ప్రత్యేకత అని తెలిపారు. తెలంగాణ ప్రజల జీవన విధానంలో బతుకమ్మ పండుగ అంతర్భాగంగా నిలిచిందన్నారు. ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై సద్దుల బతుకమ్మతో ముగిసే తొమ్మిది రోజుల పండుగలో మహిళలు తమ కుటుంబ సభ్యులు, పిల్లాపాపలతో కలిసి ఒకచోట చేరి బతుకమ్మను పూజిస్తూ ఆటపాటలతో ఆనందంగా గడుపుతారని పేర్కొన్నారు. తరతరాలుగా వస్తున్న తెలంగాణ సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో బతుకమ్మ వేడుకలు కీలక పాత్ర పోషిస్తున్నాయని మహిళలు తెలిపారు. మహంకాళి ఆలయ ఆవరణలో మహిళల ఆటపాటలతో పండుగ వాతావరణం నెలకొంది.

రామప్ప వారసత్వానికి ఓపెన్‌కాస్ట్ ముప్పు!

- ప్రతిపాదిత బొగ్గు తవ్వకాల ప్రాజెక్టును నిలిపివేయాలి
- 25 గ్రామాల ప్రజల జీవనోపాధి, పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేయాలి: మానవ హక్కుల వేదిక



ములుగు జిల్లా, అక్టోబర్ 10 (నిత్యం నిఘా ప్రతినిధి): ప్రపంచ వారసత్వ గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం, రామప్ప చెరువు మనుగడకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని పేర్కొంటూ సింగరేణి ప్రతిపాదిత ఓపెన్‌కాస్ట్ బొగ్గు తవ్వకాల ప్రాజెక్టును వెంటనే నిలిపివేయాలని మానవ హక్కుల వేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా శాఖ డిమాండ్ చేసింది. ఈ ప్రాజెక్టు వల్ల పర్యావరణానికి కలిగే నష్టం, ప్రజల జీవనోపాధిపై పడే ప్రభావాలపై అవగాహన కల్పించేందుకు శనివారం జంగాలపల్లి క్రాస్ నుంచి రామప్ప దేవాలయం వరకు చైతన్య ర్యాలీ నిర్వహించింది. ఈ సందర్భంగా వేదిక ప్రతినిధులు మాట్లాడుతూ.. మూడు టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం కలిగిన రామప్ప చెరువుపై బొగ్గు తవ్వకాల ప్రభావాన్ని తక్కువగా అంచనా వేయరాదన్నారు. భౌగోళిక పరిస్థితులు, తవ్వకాల సమయంలో జరిగే పేలుళ్ల వల్ల ఏర్పడే భూకంపనాలు, భూగర్భ చీలికల కారణంగా చెరువుకు ముప్పు వాటిల్లే అవకాశాలపై వ్యక్తమవుతున్న ఆందోళనలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. సుమారు 25 గ్రామాల ప్రజల భవిష్యత్తును ప్రభావితం చేసే ఈ ప్రాజెక్టుపై ప్రజలకు పూర్తి సమాచారం అందించాలని, పర్యావరణ ప్రభావాలపై సమగ్ర అధ్యయనం చేసిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేశారు. ఓపెన్‌కాస్ట్ తవ్వకాల వల్ల దుమ్ము, ధూళితో వాయు కాలుష్యం పెరగడంతో పాటు పంటల దిగుబడులు తగ్గి వ్యవసాయంపై ఆధారపడిన కుటుంబాలు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. భూములు కోల్పోయే కుటుంబాలతోపాటు పరిసర గ్రామాల ప్రజల ఆరోగ్యం, పర్యావరణం, జీవన ప్రమాణాలపైనా ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. తాడిచెర్ల తదితర ప్రాంతాల్లో ఓపెన్‌కాస్ట్ తవ్వకాల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు. ప్రజల జీవనాధారాలను దెబ్బతీసే అభివృద్ధి వల్ల ఎవరికి ప్రయోజనం చేకూరుతుందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని వేదిక ప్రతినిధులు ప్రశ్నించారు. రామప్ప వారసత్వ సంపద, ప్రకృతి వనరులు, 25 గ్రామాల ప్రజల భవిష్యత్తును కాపాడేందుకు ప్రతిపాదిత ప్రాజెక్టును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ చైతన్య ర్యాలీలో మానవ హక్కుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాధావత్ రాజు, రాష్ట్ర కార్యదర్శి టి. హరికృష్ణ, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు అద్దునూరి యాదగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి వి. దిలీప్, సభ్యులు ఏ. శ్రీనివాస్, గణేష్, ఉయ్యాల సురేందర్, అచ్యుత్ కుమార్, పొన్నాల రమేష్, జి. పద్మజ, పి. శ్రీనివాస్, మండల యుగంధర్, లవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పస్రాలో పోలీసుల ముమ్మర తనిఖీలు

- అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు
- వేగ పరిమితి దాటితే లారీలను స్వాధీనం చేసుకుంటాం: ఎస్సై తాజోద్దీన్







ములుగు జిల్లా/పస్రా, అక్టోబర్ 10 (నిత్యం నిఘా ప్రతినిధి) పండుగ వేళ రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ములుగు జిల్లా పస్రా జాతీయ రహదారిపై పోలీసులు ముమ్మర వాహన తనిఖీలు చేపట్టారు. జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామ్‌నాథ్ ఆదేశాల మేరకు ఎస్సై తాజోద్దీన్ ఆధ్వర్యంలో లారీలు, బస్సులు, కార్లతోపాటు ఇతర వాహనాలను తనిఖీ చేశారు. వాహనదారులు రహదారి భద్రతా నిబంధనలు పాటించేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు వాహనదారులకు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నారా అనే పరీక్షలు నిర్వహించారు. ముఖ్యంగా ఇసుక లారీల అతివేగం, డ్రైవర్ల నిర్లక్ష్యపు డ్రైవింగ్, నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడపడంపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. జాతీయ రహదారిపై నిర్ణీత వేగ పరిమితిని దాటి ప్రయాణించే లారీలను గుర్తించి కేసులు నమోదు చేస్తామని ఎస్సై తాజోద్దీన్ హెచ్చరించారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ఇతర ప్రయాణికుల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని పేర్కొన్నారు. లారీలకు తప్పనిసరిగా వేగ నియంత్రణ పరికరాలు ఏర్పాటు చేసుకోవాలని, నిర్ణీత వేగ పరిమితిని పాటించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైన సందర్భాల్లో లారీలను స్వాధీనం చేసుకుంటామని స్పష్టం చేశారు. డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడపడం, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. పండుగ సమయంలో ప్రజలు ప్రయాణాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని పోలీసులు కోరారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలని, కార్లలో ప్రయాణించేవారు భద్రతా పట్టీ పెట్టుకోవాలని, వాహనాలకు సంబంధించిన పత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, అలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల ప్రాణాల రక్షణే ప్రధాన లక్ష్యంగా పస్రా జాతీయ రహదారిపై వాహన తనిఖీలు నిరంతరం కొనసాగిస్తామని ఎస్సై తాజోద్దీన్ తెలిపారు. వాహనదారులు పోలీసులకు సహకరిస్తూ రహదారి భద్రతా నిబంధనలు పాటించాలని కోరారు.

ట్యాక్సీ యూనియన్ నాయకుడిపై దాడి.. హనుమకొండలో నిరసన

- సీరా లక్ష్మణ్‌పై దాడిని ఖండిస్తూ అశోకా కూడలిలో కార్మికుల ఆందోళన
- యూనియన్ బంద్‌కు మద్దతు.. రాస్తారోకోతో ట్రాఫిక్‌కు అంతరాయం

హనుమకొండ, అక్టోబర్ 10 (నిత్యం నిఘా ప్రతినిధి): రుద్రమాదేవి ట్యాక్సీ యూనియన్ అధ్యక్షుడు సీరా లక్ష్మణ్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ యూనియన్ నాయకులు, కార్మికులు హనుమకొండలో నిరసనకు దిగారు. అక్టోబర్ 10న నగరంలోని అశోకా కూడలి వద్ద పెద్దఎత్తున ఆందోళన నిర్వహించి దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

యూనియన్ బంద్‌కు మద్దతు

యూనియన్ ఇచ్చిన బంద్ పిలుపునకు మద్దతుగా నిరసన కార్యక్రమం చేపట్టినట్లు నాయకులు తెలిపారు. కార్మిక నాయకులపై భౌతిక దాడులకు పాల్పడటాన్ని తీవ్రంగా ఖండించారు. ఇలాంటి ఘటనలు పునరావృతమైతే సహించేది లేదని హెచ్చరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడుతామని స్పష్టం చేశారు. నాయకులపై జరిగే దాడులను ఎదుర్కొంటామని, కార్మికుల సంక్షేమం కోసం తమ పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు.

అశోకా కూడలి వద్ద ట్రాఫిక్‌కు అంతరాయం

నిరసనకారులు రోడ్డుపై బైఠాయించడంతో అశోకా కూడలి పరిసర ప్రాంతాల్లో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు చర్యలు చేపట్టారు. అనంతరం ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించే ప్రయత్నం చేశారు.

ఆపదలో ఉన్నవారికి రక్తదానం.. మానవత్వానికి ప్రతీకగా యువసేన సభ్యులు

- **37వసారి రక్తదానం చేసిన కొత్తపల్లి సతీష్.. అత్యవసర వేళ స్పందించిన కొమ్ము శ్రీనివాస్**





రక్తదానం చేయాలని యువసేన సభ్యులు పిలుపునిచ్చా

పెద్దపల్లి జిల్లా / కమాన్‌పూర్, అక్టోబర్ 10 (నిత్యం నిఘా ప్రతినిధి): ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ ప్రాణాలను కాపాడాలనే సేవాభావంతో ఛత్రపతి శివాజీ యువసేన సభ్యులు రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఇద్దరు బాధితులకు అత్యవసరంగా రక్తం అవసరం కావడంతో స్పందించి రక్తదానం చేశారు.కమాన్‌పూర్ మండలం శాలపల్లి గ్రామానికి చెందిన మాటేటి మల్లమ్మ అనారోగ్యంతో గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆమెకు ఓ పాజిటివ్ (O+) రక్తం అవసరమని కుటుంబ సభ్యులు ఛత్రపతి శివాజీ యువసేన సభ్యులను సంప్రదించారు. దీంతో యువసేన ఉపాధ్యక్షుడు, సిద్ధిపల్లి ఉపసర్పంచ్ కొత్తపల్లి సతీష్ ఆసుపత్రికి వెళ్లి రక్తదానం చేశారు. సతీష్ ఇప్పటివరకు 37సార్లు రక్తదానం చేయడం విశేషం.అదేవిధంగా రామగిరి మండలం చందనాపూర్ గ్రామానికి చెందిన కాటరాపు రవికి అత్యవసరంగా ఏ పాజిటివ్ (A+) రక్తం అవసరం కావడంతో యువసేన మాజీ ఉపాధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్ స్పందించి రక్తదానం చేశారు. అత్యవసర సమయంలో ముందుకొచ్చి రక్తదానం చేసిన ఇద్దరినీ బాధితుల కుటుంబ సభ్యులు అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ యువసేన అధ్యక్షుడు మల్యాల శేఖర్‌తో పాటు యువసేన సభ్యులకు బాధితుల కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, ఆపదలో ఉన్నవారిని ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా

పూల సింగిడిగా బతుకమ్మ.. మంథనిలో పండుగ సందడి!

- **తీరొక్క పూలతో ప్రకృతికి పూజలు.. ఆడపడుచుల ఆటపాటలతో గంగాపురిలో పండుగ శోభ**



పెద్దపల్లి జిల్లా,ల్ / మంథని, అక్టోబర్ 10 (నిత్యం నిఘా ప్రతినిధి): తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీకగా, ప్రకృతిని ఆరాధించే అపురూపమైన పండుగగా బతుకమ్మ సంబరాలు మంథని పట్టణంతో పాటు గంగాపురిలో సందడి చేయనున్నాయి. తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి వేడుకలు జరుపుకునేందుకు మహిళలు, యువతులు సిద్ధమవుతున్నారు. పూల పరిమళాలు, సంప్రదాయ పాటలు, ఆటపాటలతో పల్లెల్లో పండుగ శోభ వెల్లివిరియనుంది. బతుకమ్మ అంటే కేవలం పూలను పేర్చడం మాత్రమే కాదు.. ప్రకృతిని పూజించడం, మహిళల మధ్య ఆత్మీయ అనుబంధాలను చాటడం, తరతరాలుగా వస్తున్న తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడం. రంగురంగుల పూలను వరుసలుగా పేర్చి మధ్యలో గౌరమ్మను ప్రతిష్ఠించి, బతుకమ్మ చుట్టూ చేరి చప్పట్లు కొడుతూ పాటలు పాడటం ఈ పండుగ ప్రత్యేకత. పుట్టింటి జ్ఞాపకాలు, కుటుంబ బంధాలు, మహిళల ఐక్యత ఈ వేడుకల్లో ప్రతిబింబిస్తాయి. మంథని పట్టణం, గంగాపురిలో మహిళలు, యువతులు సంప్రదాయ దుస్తులు ధరించి తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించనున్నారు. సాయంత్రం వేళ బతుకమ్మల చుట్టూ చేరి సామూహికంగా పాటలు పాడుతూ ఆడిపాడే వేడుకలు తెలంగాణ పల్లె సంస్కృతికి అద్దం పట్టనున్నాయి. ప్రకృతిలో సహజంగా లభించే పూలను పూజల్లో ఉపయోగిస్తూ పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యాన్ని చాటడం ఈ పండుగలోని మరో విశిష్టత. తొమ్మిది రోజులపాటు వివిధ రకాల నైవేద్యాలతో బతుకమ్మను పూజిస్తూ వేడుకలు నిర్వహిస్తారు. ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమయ్యే సంబరాలు చివరి రోజు సద్దుల బతుకమ్మతో ముగుస్తాయి. భక్తి, ఆనందం, ఆత్మీయతల కలయికగా సాగే ఈ వేడుకలు తెలంగాణ ప్రజల సాంస్కృతిక వైభవాన్ని చాటుతాయి. పూలలో ప్రకృతి అందం.. పాటల్లో తెలంగాణ సంస్కృతి.. ఆటల్లో ఆడపడుచుల ఆనందం కలగలిసిన బతుకమ్మ పండుగ మంథని పట్టణం, గంగాపురిలో సందడి నింపనుంది. “బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో” అంటూ మహిళల గొంతుల్లో పండుగ పాటలు మార్మోగనున్నాయి.

ఆరోగ్యశ్రీ రోగుల పట్ల నిర్లక్ష్యమా?

- **హనుమకొండ రోహిణి ఆసుపత్రిలో రెండు గంటలకుపైగా నిరీక్షణ!**
- **ఆరోగ్యమిత్ర, ఆరోగ్యశ్రీ సిబ్బంది.. డ్యూటీ వైద్యుడి కోసం రోగుల పడిగాపులు**



హనుమకొండ, అక్టోబర్ 10 (నిత్యం నిఘా ప్రతినిధి): పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్యశ్రీ పథకం కింద చికిత్స కోసం ఆసుపత్రికి వచ్చిన రోగులకు నిరీక్షణ తప్పడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. హనుమకొండలోని రోహిణి ఆసుపత్రిలో ఆరోగ్యమిత్ర, ఆరోగ్యశ్రీ సిబ్బంది, విధుల్లో ఉండాల్సిన వైద్యుడి కోసం రోగులు రెండు గంటలకు పైగా వేచి చూడాల్సి వచ్చిందనే సమాచారం ఆందోళన కలిగిస్తోంది. అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం కోసం వచ్చినవారు గంటల తరబడి ఎదురుచూడాల్సి రావడంపై రోగులు, వారి కుటుంబ సభ్యులు అసహనం వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది.

వైద్యం కోసం వస్తే.. నిరీక్షణేనా?

అనారోగ్యంతో ఆసుపత్రికి వచ్చే రోగులకు సకాలంలో వైద్యసేవలు అందడం అత్యంత ముఖ్యం. ముఖ్యంగా ఆరోగ్యశ్రీ పథకం కింద చికిత్స పొందే పేద, మధ్యతరగతి కుటుంబాలకు సంబంధిత సిబ్బంది అందుబాటులో ఉండటం అవసరం. అయితే రోహిణి ఆసుపత్రిలో సిబ్బంది, డ్యూటీ వైద్యుడి కోసం రెండు గంటలకు పైగా వేచి ఉండాల్సి వచ్చిందన్న సమాచారం ఆసుపత్రిలో సేవల నిర్వహణపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఇప్పటికే అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న రోగులు ఎవరిని సంప్రదించాలో తెలియక నిరీక్షించాల్సిన పరిస్థితి ఉంటే, అది వారి బాధలను మరింత పెంచుతుంది.

ఆరోగ్యమిత్ర సేవలు అందుబాటులో ఉన్నాయా?

ఆరోగ్యశ్రీ పథకం కింద చికిత్స పొందే రోగులకు అవసరమైన సమాచారం అందించడం, పథకానికి సంబంధించిన ప్రక్రియలో సహకరించడం వంటి అంశాల్లో ఆరోగ్యమిత్ర విభాగం కీలక పాత్ర పోషిస్తుంది. ఈ సిబ్బంది అందుబాటులో లేకపోతే రోగులు తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియక ఇబ్బందులు పడే అవకాశం ఉంది. అందువల్ల ఆరోగ్యమిత్ర, ఆరోగ్యశ్రీ విభాగాల సిబ్బంది నిర్ణీత సమయాల్లో అందుబాటులో ఉండేలా ఆసుపత్రి యాజమాన్యం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

డ్యూటీ వైద్యుడి కోసం ఇంతసేపా?

ఆసుపత్రిలో విధుల్లో ఉండాల్సిన వైద్యుడు అందుబాటులో లేక రోగులు ఎక్కువసేపు వేచి ఉండాల్సి వస్తే వైద్యసేవలపై ప్రభావం పడే ప్రమాదం ఉంది. ముఖ్యంగా అత్యవసర చికిత్స అవసరమైన రోగుల విషయంలో ఆలస్యం కాకుండా తగిన ఏర్పాట్లు ఉండాలి. రోహిణి ఆసుపత్రిలో డ్యూటీ వైద్యుడి అందుబాటుపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో సంబంధిత అధికారులు వాస్తవ పరిస్థితులను పరిశీలించాల్సిన అవసరం ఉంది.

పర్యవేక్షణ ఎక్కడ?

ఆరోగ్యశ్రీ పథకం కింద ప్రైవేటు ఆసుపత్రుల్లో అందుతున్న సేవలు, సిబ్బంది అందుబాటు, రోగులకు ఎదురవుతున్న ఇబ్బందులపై సంబంధిత వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పర్యవేక్షణ చేపట్టాలి. రోగులు గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి ఎందుకు ఏర్పడింది? ఆరోగ్యమిత్ర, ఆరోగ్యశ్రీ సిబ్బంది విధుల్లో ఉన్నారా? డ్యూటీ వైద్యుడు అందుబాటులో ఉన్నారా? అనే అంశాలపై విచారణ జరిపి వాస్తవాలను నిర్ధారించాల్సిన అవసరం ఉంది. పేదలకు వైద్య ఖర్చుల భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రోగులకు సకాలంలో సేవలు అందాలి. ఈ నేపథ్యంలో రోహిణి ఆసుపత్రిలో రోగులకు ఎదురైనట్లు చెబుతున్న ఇబ్బందులపై ఆసుపత్రి యాజమాన్యం స్పందించడంతో పాటు, సంబంధిత అధికారులు పరిశీలన జరిపి అవసరమైన చర్యలు తీసుకోవాలని రోగులు కోరుతున్నారు. అయితే ఈ ఘటనపై ఆసుపత్రి యాజమాన్యం, సంబంధిత అధికారుల వివరణ తెలియాల్సి ఉంది.

కమలాపురంలో ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు





మంగపేట, అక్టోబర్ 10 (నిత్యం నిఘా ప్రతినిధి): ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురం గ్రామంలో ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ తొలిరోజు సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మల చుట్టూ చేరి పాటలు పాడుతూ, ఆటలాడుతూ ఉత్సాహంగా వేడుకలు జరుపుకున్నారు. గ్రామంలో పండుగ సందడి నెలకొనగా, మహిళల కోలాటాలు, బతుకమ్మ పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలంగాణ ఆడపడుచుల ఐక్యతను, ప్రకృతిపై ప్రేమను చాటిచెప్పే బతుకమ్మ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు.

మంథనిలో నేటి నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు



పెద్దపల్లి జిల్లా / మంథని, అక్టోబర్ 10 (నిత్యం నిఘా ప్రతినిధి):మంథని పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అక్టోబర్ 11, ఆదివారం నుంచి 20వ తేదీ మంగళవారం వరకు వైభవంగా నిర్వహించనున్నారు. ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయాన్ని అందంగా అలంకరించారు. తొమ్మిది రోజుల పాటు అమ్మవారిని వివిధ దేవతా స్వరూపాల్లో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకునేలా ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.ఉత్సవాల తొలిరోజు ఉదయం 6 గంటలకు అఖండ దీపారాధన, పుణ్యాహవాచనం, 7.45 గంటలకు కలశస్థాపన, ఉదయం 9 గంటలకు నాదబ్రహ్మ సప్తాహ దీక్ష కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ నెల 17న రాత్రి 9 గంటలకు చక్రిభజన, 18న గోపాల కాలువలు నిర్వహించనున్నారు. అనంతరం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని కోలాటాలతో పట్టణ పురవీధుల్లో ఊరేగించనున్నారు. రాత్రి భజనలు, లలితా పారాయణం, దుర్గా జననం, పవళింపు సేవ, ఆశీర్వచన కార్యక్రమాలు జరగనున్నాయి.నవరాత్రుల్లో తొలిరోజు శ్రీ దుర్గాదేవి, రెండో రోజు శ్రీ బాలా త్రిపుర సుందరీదేవి, మూడో రోజు శ్రీ గాయత్రీదేవి, నాలుగో రోజు శ్రీ అన్నపూర్ణాదేవి, ఐదో రోజు శ్రీ కాత్యాయనీదేవి, ఆరో రోజు శ్రీ లలితా త్రిపుర సుందరీదేవి, ఏడో రోజు శ్రీ మహాలక్ష్మీదేవి, ఎనిమిదో రోజు మూలా నక్షత్రాన్ని పురస్కరించుకొని శ్రీ సరస్వతీదేవి అలంకరణల్లో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. దుర్గాష్టమి, విజయదశమి సందర్భంగా ప్రత్యేక అలంకరణలు, పూజలు నిర్వహించనున్నారు.నవరాత్రి ఉత్సవాల్లో ముత్తైదువులు అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించడం శుభప్రదమని భక్తుల విశ్వాసం. తొమ్మిది రోజుల పాటు నిరంతర సామూహిక భజనలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. దసరా పండుగ చివరి రోజున అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పట్టణ పురవీధుల్లో ఊరేగించడంతో పాటు వివిధ ప్రాంతాల్లో ఉట్టి కొట్టే కార్యక్రమాలు చేపట్టనున్నారు.ఆధ్యాత్మిక చింతన, మనోనిగ్రహం, ఆత్మజ్ఞానం పెంపొందించుకోవడానికి నవరాత్రి ఉత్సవాలు దోహదపడతాయని ఆలయ నిర్వాహకులు పేర్కొన్నారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారిని ఆరాధించడం ద్వారా మానసిక ప్రశాంతత, ఆధ్యాత్మిక తృప్తి లభిస్తాయని భక్తులు విశ్వసిస్తారు. నవరాత్రి ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ ప్రధాన అర్చకులు మారుపాక ప్రశాంత్ కోరారు.

ఇల్లంద ఊర చెరువుకు మహర్దశ



వరంగల్ జిల్లా / వర్ధన్నపేట, అక్టోబర్ 10 (నిత్యం నిఘా ప్రతినిధి): ఇల్లంద గ్రామ ఊర చెరువుకు మహర్దశ పట్టనుంది. గ్రామానికి కీలకమైన నీటి వనరుగా ఉన్న చెరువు కట్ట మరమ్మతుల కోసం రూ.40 లక్షల నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శంకుస్థాపన చేశారు. దీంతో చెరువు కట్ట పటిష్టత పెరగడంతో పాటు నీటి నిల్వకు మరింత భరోసా లభిస్తుందని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో చెరువులు వ్యవసాయానికి, నీటి అవసరాలకు ఎంతో కీలకమని, వాటి పరిరక్షణతోనే జలవనరులను భవిష్యత్తు తరాలకు అందించగలమని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఇల్లంద ఊర చెరువు కట్ట మరమ్మతులకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించడం ప్రాధాన్యం సంతరించుకుంది.చేపట్టనున్న మరమ్మతు పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఈత చెట్టుపై నుంచి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు



పెద్దపల్లి జిల్లా / మంథని, అక్టోబర్ 10 (నిత్యం నిఘా ప్రతినిధి): ఈత చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కిందపడి తీవ్రంగా గాయపడిన గీత కార్మికుడు వంగల ప్రవీణ్ గౌడ్‌ను మంథని గీత గౌడ సహకార సంఘం సభ్యులు శనివారం పరామర్శించారు. మంథని మండలం సూరయ్యపల్లికి చెందిన ప్రవీణ్ గౌడ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.కుటుంబ పోషణ కోసం నిత్యం ఈత చెట్లెక్కి జీవనోపాధి పొందే గీత కార్మికులు అనేక ప్రమాదాలను ఎదుర్కొంటున్నారని సంఘం సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. రెక్కల కష్టంతో కుటుంబాన్ని పోషించే కార్మికుడు ప్రమాదానికి గురైతే ఆ కుటుంబం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు.ప్రవీణ్ గౌడ్‌కు మెరుగైన వైద్యం అందించడంతో పాటు, ఆయన కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు. ప్రమాదంలో గాయపడిన కార్మికుడి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రవీణ్ గౌడ్ త్వరగా కోలుకుని తిరిగి తన కుటుంబంతో సంతోషంగా గడపాలని సంఘం సభ్యులు ఆకాంక్షించారు. కష్టపడి జీవించే గీత కార్మికుల భద్రతకు, వారి కుటుంబాల సంక్షేమానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

అన్నారంలో ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు



వరంగల్ జిల్లా / పర్వతగిరి, అక్టోబర్ 10 (నిత్యం నిఘా ప్రతినిధి): పర్వతగిరి మండలం అన్నారం గ్రామంలో నిర్వహించిన ఎంగిలిపూల బతుకమ్మ సంబరాల్లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొని సందడి చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకల్లో ఆడపడుచులతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహిళలతో కలిసి కోలాటాలు ఆడుతూ, బతుకమ్మ పాటలు పాడుతూ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. చిన్నారులతో సరదాగా గడుపుతూ వారిలో ఉత్సాహాన్ని నింపారు. మహిళలతో కలిసిమెలిసి ఆటపాటల్లో పాల్గొనడంతో అన్నారం గ్రామంలోని ఆరో వార్డులో పండుగ సందడి నెలకొంది.తెలంగాణ ఆడపడుచులు భక్తిశ్రద్ధలతో జరుపుకునే బతుకమ్మ పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ప్రజలతో కలిసి పండుగ వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు, చిన్నారులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాల్సిందే

- ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న మోదీ
- ఏఐఎస్ఎఫ్. ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జ్ఞానేశ్ కుమార్ దిష్టిబొమ్మ దగ్ధం



నిత్యం నిఘా, ఖమ్మం, అక్టోబర్ 10 : ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాల్సిందేనని.ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఇటికల రామకృష్ణ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి చింతల రమేష్,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బుర్ర మనోజ్ లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్థానిక ఖమ్మంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ముందు జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగానికి లోబడి స్వతంత్ర సంస్థగా ఉండాల్సిన ఎన్నికల సంఘాన్ని బీజేపీ మోడీ ప్రభుత్వం వారి రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటూ,ఎన్నికల అధికారి జ్ఞేనేష్ కుమార్ ని అడుపెట్టుకొని ఓట్ చోరికి పాల్పడ్డారని వారు ఆరోపించారు. దేశంలో దాదాపు 30 రాష్ట్రలలో 13 కోట్లకు పైగా ఓట్లను తొలగించి, పౌరుల ప్రాధమిక హక్కుపై బీజేపీ మోడీ ప్రభుత్వం దాడి చేసిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో దొంగ ఓటర్ల తొలగింపు పేరుతో రాజ్యాంగాన్ని చేతులోకి తీసుకొని ఉన్న ఓట్లను తొలగిస్తే చూస్తూ ఊరుకునేది లేదనీ,ఓట్ చోరికి పాల్పడిన ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞేనేష్ కుమార్ ని తొలగించాల్సిందే అన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు మేకల పవన్, బొప్పి ఉమా, చీర కృష్ణ ప్రసాద్, నరేష్, ఉమేష్, సురేష్, లోకేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఏటూరునాగారంలో ఘనంగా పూలసింగిడి సంబరాలు

ఏటూరునాగారం, అక్టోబర్ 10 (నిత్యం నిఘా ప్రతినిధి): తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పూలసింగిడి (బతుకమ్మ) సంబరాలు ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలోని బొడ్రాయి ప్రాంగణంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. బొడ్రాయి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలను గ్రామ సర్పంచ్ కాకుల మధ్రి శ్రీలత లక్ష్మణ్ బాబు సాంప్రదాయబద్ధంగా ప్రారంభించారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, వాటి చుట్టూ చేరిన ఆడపడుచులు ఆటపాటలతో సందడి చేశారు.తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర రకరకాల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలు పండుగకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రకృతిని పూజిస్తూ, పూలకు ప్రాధాన్యమిస్తూ నిర్వహించే ఈ వేడుకలు తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తున్నాయి. బొడ్రాయి ప్రాంగణంలో బతుకమ్మ పాటలు మార్మోగడంతో పండుగ వాతావరణం నెలకొంది.బతుకమ్మ పండుగ కేవలం పూలను పేర్చి పూజలు చేయడానికే పరిమితం కాకుండా ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధాన్ని చాటుతుంది. తరతరాలుగా వస్తున్న తెలంగాణ సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి, మధ్యలో గౌరమ్మను ప్రతిష్ఠించి, చుట్టూ చేరి పాటలు పాడుతూ ఆడిపాడటం ఈ పండుగ ప్రత్యేకత.తొమ్మిది రోజులపాటు వివిధ రూపాల్లో బతుకమ్మను పూజిస్తూ, చివరి



రోజు సద్దుల బతుకమ్మతో వేడుకలను ఘనంగా ముగిస్తారు. పూల సౌందర్యం, జానపద గీతాల మాధుర్యం, ఆడపడుచుల ఆటపాటలతో బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతీ వైభవాన్ని ప్రతిబింబిస్తుంది. ఏటూరునాగారంలో ప్రారంభమైన ఈ సంబరాలు రానున్న రోజుల్లో మరింత ఉత్సాహంగా కొనసాగనున్నాయి.

భద్రకాళి అమ్మవారికి 27 కిలోల పసుపుతో అభిషేకం

- ఘనంగా శరన్నవరాత్రి మహోత్సవాలకు అంకురార్పణ

వరంగల్ / భద్రకాళి ఆలయం , అక్టోబర్ 10 (నిత్యం నిఘా ప్రతినిధి):వరంగల్ నగరంలోని చారిత్రక శ్రీ భద్రకాళి దేవస్థానంలో దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలకు శనివారం అంకురార్పణ జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారిని జగత్ప్రసూతికా అలంకారంలో దర్శనమిచ్చేలా అలంకరించి, భక్తులు సమర్పించిన 27 కిలోల స్వచ్ఛమైన పసుపు చూర్ణంతో హరిద్రాభిషేకం నిర్వహించారు. పసుపుమయమైన అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఉదయం అమ్మవారికి నిత్యాహ్నిక పూజలు నిర్వహించిన అనంతరం వైదిక క్రతువులతో హరిద్రాభిషేకం జరిపారు. అనంతరం జగత్ప్రసూతికా అలంకారంలో ఉన్న అమ్మవారిని భక్తులకు దర్శనమిచ్చేలా ఏర్పాట్లు చేశారు. సాయంత్రం వరకు భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. పసుపుతో అలంకరించిన అమ్మవారిని దర్శించుకోవడం అపూర్వమైన అనుభూతినిచ్చిందని భక్తులు తెలిపారు. అనంతరం వాస్తు యాగం, పర్యగ్నికరణం నిర్వహించి శరన్నవరాత్రి ఉత్సవాలకు అంకురార్పణ చేశారు.

జగత్ప్రసూతికా అలంకార విశిష్టత

జగత్ప్రసూతికా అలంకారం వెనుక ఉన్న ఆధ్యాత్మిక విశిష్టతను ఆలయ పూజారి భద్రకాళి శేషు భక్తులకు వివరించారు. సమస్త జగత్తుకు ఆదిమూలమైన మహాలక్ష్మి నుంచే మహాకాళి, మహాసరస్వతి ఆవిర్భవించారని, త్రిశక్తుల ద్వారా సృష్టి, స్థితి, లయలు కొనసాగుతున్నాయని తెలిపారు. జగత్తును ప్రసవించిన తల్లిగా అమ్మవారిని భావించి జగత్ప్రసూతికా అలంకారంలో పూజిస్తారని వివరించారు.ప్రసవానంతరం తల్లికి పసుపు లేపనం చేసి స్నానం చేయించే సంప్రదాయానికి ప్రతీకగా అమ్మవారికి హరిద్రా లేపనం చేసి, అనంతరం అభిషేకం నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఈ అలంకారం ద్వారా జగన్మాత సృష్టిశక్తిని ఆరాధిస్తారని తెలిపారు.అలాగే అమావాస్య తిథికి పితృదేవతలు అధిదేవతలుగా భావించబడతారని, ఈ రోజున జగన్మాతను ఆరాధించడం వల్ల పితృదేవతల అనుగ్రహం లభిస్తుందని భక్తుల విశ్వాసమని వివరించారు. ఈ నేపథ్యంలోనే భాద్రపద అమావాస్య రోజున అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు విశేషంగా తరలివస్తారని తెలిపారు.



అదివారం నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు

ఆదివారం ఉదయం 4 గంటలకు అమ్మవారికి పూర్ణాభిషేకం నిర్వహించడంతో పరాభవ నామ సంవత్సర దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు అధికారికంగా ప్రారంభం కానున్నాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దర్శన ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి రామల సునీత తెలిపారు.

పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య భరోసా

కరీంనగర్ జిల్లా / జమ్మికుంట, అక్టోబర్ 10 (నిత్యం నిఘా ప్రతినిధి):

వైద్యం రోజురోజుకూ ఖరీదవుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చులు భారంగా మారుతున్నాయి. ఇలాంటి తరుణంలో రోగుల ఆరోగ్య సమస్యలను అర్థం చేసుకుంటూ, వారి ఆర్థిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని వైద్య సేవలు అందించడం ప్రాధాన్యత సంతరించుకుంటోంది. ఈ నేపథ్యంలో జమ్మికుంట పట్టణంలోని సంజీవని బహుళ ప్రత్యేక వైద్యశాలలో స్త్రీ వైద్య నిపుణురాలిగా, సంతానలేమి సమస్యల చికిత్స నిపుణురాలిగా సేవలందిస్తున్న డాక్టర్ ఎం. ప్రణీత సేవలు స్థానికంగా చర్చనీయాంశమవుతున్నాయి.

రోగుల పట్ల మానవీయ దృక్పథం

వైద్య వృత్తిని కేవలం వృత్తిగా కాకుండా సేవా బాధ్యతగా భావించడం ఎంతో ముఖ్యమని వైద్య రంగం గుర్తుచేస్తోంది. ముఖ్యంగా మహిళల ఆరోగ్యం, గర్భధారణకు సంబంధించిన సమస్యలు, సంతానలేమి వంటి సున్నితమైన అంశాల్లో వైద్య చికిత్సతో పాటు రోగులకు మానసిక ధైర్యం కల్పించడం కూడా అవసరం. రోగుల సమస్యలను ఓపికగా తెలుసుకొని, వారికి తగిన వైద్య మార్గదర్శకత్వం అందించడం ద్వారా వైద్యులపై నమ్మకం పెరుగుతుంది.

వైద్య ఖర్చుల భారాన్ని తగ్గించడమే లక్ష్యం కావాలి

కుటుంబంలో ఒకరు అనారోగ్యానికి గురైతే వైద్య ఖర్చుల ప్రభావం కుటుంబ ఆర్థిక పరిస్థితిపై పడుతుంది. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలు చికిత్స కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితులను ఎదుర్కొంటుంటాయి. ఇలాంటి సందర్భాల్లో రోగుల ఆర్థిక ఇబ్బందులను అర్థం చేసుకొని, అందుబాటులో ఉన్న చికిత్సా విధానాలు, వైద్య సదుపాయాల గురించి వివరించడం ఎంతో ఉపయోగకరం. ఆర్థిక స్థోమతకు అనుగుణంగా వైద్య సేవలు పొందే మార్గాలపై అవగాహన కల్పించడం కూడా వైద్య సేవల్లో కీలకమైన అంశం.

మహిళల ఆరోగ్యంపై అవగాహన అవసరం

మహిళలు తమ ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా, అవసరమైన సమయంలో వైద్యులను సంప్రదించాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. స్త్రీ సంబంధిత ఆరోగ్య సమస్యలు, గర్భధారణ సమయంలో ఎదురయ్యే ఇబ్బందులు, సంతానలేమి సమస్యలకు సంబంధించి సరైన సమయంలో వైద్య సలహా తీసుకోవడం ముఖ్యం. మహిళలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడం, వారి సమస్యలను గోప్యతతో అర్థం చేసుకొని తగిన చికిత్స అందించడం కుటుంబ ఆరోగ్య పరిరక్షణకు దోహదపడుతుంది.

మానవత్వమే వైద్య సేవలకు అసలైన విలువ

ఆధునిక వైద్య సదుపాయాలతో



పాటు రోగుల పట్ల ఓర్పు, ఆప్యాయత, బాధ్యత కూడా వైద్య సేవల్లో కీలక పాత్ర పోషిస్తాయి. రోగి పరిస్థితిని అర్థం చేసుకోవడం, కుటుంబ సభ్యులకు తగిన సూచనలు ఇవ్వడం, చికిత్సకు సంబంధించిన వివరాలను స్పష్టంగా తెలియజేయడం ప్రజల్లో వైద్యుల పట్ల విశ్వాసాన్ని పెంపొందిస్తాయి. జమ్మికుంట పట్టణంలోని సివిల్ ఆసుపత్రి రోడ్డులో ఉన్న సంజీవని బహుళ ప్రత్యేక వైద్యశాలలో సేవలందిస్తున్న డాక్టర్ ఎం. ప్రణీత మరింత మంది మహిళలకు, పేద, మధ్యతరగతి కుటుంబాలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని స్థానికులు ఆకాంక్షిస్తున్నారు. వైద్యం అందరికీ అందుబాటులో ఉండేలా ప్రభుత్వ, ప్రైవేటు వైద్య రంగాలు సమన్వయంతో కృషి చేయాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

నిత్యం నిఘా
తెలుగు దినపత్రిక

హనుమాన్ నగర్‌లో అంబరాన్నంటిన ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు!

- దాసాంజనేయ స్వామి ఆలయ మైదానంలో తొలిరోజు వేడుకలు అంగరంగ వైభవం.. పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళలు
- స్థల పరిరక్షణకు సహకరిస్తా: ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి





హనుమకొండ, అక్టోబర్ 10 (నిత్యం నిఘా ప్రతినిధి):హనుమాన్ నగర్‌లోని హనుమాన్ గుడి స్థల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. దాసాంజనేయ స్వామి ఆలయ మైదానంలో నిర్వహించిన తొలిరోజు వేడుకల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. 54వ డివిజన్‌తో పాటు గుండ్లసింగారం, కొత్తూరు, నయీంనగర్, కాకతీయ విశ్వవిద్యాలయం పరిసర ప్రాంతాల నుంచి మహిళలు తరలివచ్చారు.

ఈ వేడుకలకు హనుమకొండ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తన సతీమణి, మనవరాలితో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హనుమాన్ గుడి స్థల పరిరక్షణ కోసం సమితి సభ్యులంతా ఐక్యంగా పనిచేస్తూ బతుకమ్మ వేడుకలను నిర్వహించడం అభినందనీయమన్నారు. స్థల పరిరక్షణకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. మహిళలందరికీ ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే సతీమణి సైతం మహిళలతో కలిసి కొద్దిసేపు బతుకమ్మ ఆడి సందడి చేశారు.

స్థల పరిరక్షణకు అండగా ఉంటా: రావు పద్మ

బీజేపీ రాష్ట్ర నాయకురాలు రావు పద్మ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి సంవత్సరం హనుమాన్ నగర్ వాసులు ఎంగిలిపూల బతుకమ్మను ఉత్సాహంగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ వేడుకలకు ప్రతి సంవత్సరం రావడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. హనుమాన్ గుడి స్థల పరిరక్షణకు మొదటి నుంచి తన మద్దతు ఉందని, భవిష్యత్తులోనూ తన వంతు సహకారం కొనసాగిస్తానని తెలిపారు. అనంతరం మహిళలతో ముచ్చటిస్తూ వారితో కలిసి బతుకమ్మ ఆడారు.

బతుకమ్మ వేడుకల్లో వినయ్ భాస్కర్

బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ సైతం హనుమాన్ గుడి స్థల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహిళలకు ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కురుమిళ్ల సదానందం, పోట్ల శ్రీరాములు, బీఆర్ఎస్ నాయకులు రమణారెడ్డి, సోదా కిరణ్‌తో పాటు హనుమాన్ గుడి స్థల పరిరక్షణ సమితి సభ్యులు, స్థానిక మహిళలు పాల్గొన్నారు. బతుకమ్మ ఆటపాటలు, మహిళల సందడితో ఆలయ మైదానం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.

ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు ఉపశమన సంరక్షణ

- యువతలో మానసిక ఆరోగ్యంపై అవగాహన అవసరం
- జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి రామారావు





నిత్యం నిఘా, ఖమ్మం, అక్టోబర్ 10 : ప్రపంచ హాస్పిస్ మరియు ఉపశమన సంరక్షణ దినోత్సవం సందర్భంగా ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జిజిహెచ్) లోని పాలియేటివ్ కేర్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన ర్యాలీలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అరుణా దేవి పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ రామారావు, డి ఎం హెచ్ ఓ, మాట్లాడుతూ తీవ్రమైన ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్న రోగులకు శారీరక నొప్పి నుంచి ఉపశమనం కల్పించడంతో పాటు, మానసిక ధైర్యాన్ని అందించడంలో ఉపశమన సంరక్షణ సేవలు కీలక పాత్ర పోషిస్తాయని, రోగుల జీవన నాణ్యతను మెరుగుపరచడం, వారి కుటుంబాలకు అవసరమైన సహకారం అందించడం ఈ సేవల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అనంతరం ఆయన ఆసుపత్రిలోని రోగులను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి. కిరణ్ కుమార్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్, ఎన్‌సీడీ సెల్ డీఈఓ నాగేంద్రాచారి, ఎన్. సచినారాయణ, పాలియేటివ్ కేర్ సిబ్బంది అశోక్, సుమలత, సుజాత, నాగమణి, విజయ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో మానసిక ఆరోగ్యంపై అవగాహన అవసరం

ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఖమ్మంలోని న్యూ విజన్ కళాశాలలో నిర్వహించిన మానసిక ఆరోగ్య అవగాహన సదస్సులో డాక్టర్ డి రామారావు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అరుణాదేవి పాల్గొని విద్యార్థులకు మానసిక ఆరోగ్య ప్రాధాన్యతను వివరించారు.ఈ సందర్భంగా పీఓ డాక్టర్ అరుణాదేవి మాట్లాడుతూ నేటి యువత, విద్యార్థుల్లో పెరుగుతున్న మానసిక ఒత్తిడి, ఆందోళన, నిరాశ వంటి సమస్యలను గుర్తించి, వాటిని అధిగమించేందుకు సరైన అవగాహన అవసరమని , మానసిక సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా, అవసరమైనప్పుడు నిపుణుల సహాయం తీసుకోవాలని , మానసిక స్థైర్యాన్ని పెంపొందించుకోవడం, సానుకూల ఆలోచనా విధానాన్ని అలవర్చుకోవడం ద్వారా విద్యార్థులు చదువులోనూ, వ్యక్తిగత జీవితంలోనూ మెరుగైన ఫలితాలు సాధించవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో మానసిక వైద్య నిపుణులు డాక్టర్ సోహేల్, ఎన్‌సీడీ సెల్ డీఈఓ నాగేంద్రాచారి, ఎన్. సచినారాయణ, న్యూ విజన్ కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రెజోనెన్స్ ఇన్ఫో స్కూల్‌లో ఘనంగా విజయదశమి వేడుకలు

- సంప్రదాయ దుస్తుల్లో మెరిసిన విద్యార్థులు, బతుకమ్మ ఆటపాటలతో పండుగ సందడి



నిత్యం నిఘా, ఖమ్మం, అక్టోబర్ 10 :
ఖమ్మం నగరంలోని వీడీఓస్ కాలనీలోని రెజోనెన్స్ ఇన్ఫో స్కూల్‌లో విజయదశమి పండుగను పురస్కరించుకుని వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు ఉత్సాహంగా పాల్గొని పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలను ప్రత్యేకంగా నిర్వహించారు. విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ దుస్తుల్లో ముస్తాబై బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. పండుగ ప్రాముఖ్యతను తెలియజేస్తూ పాటలు పాడి, సంప్రదాయ నృత్యాలతో అలరించారు. విద్యార్థుల ఉత్సాహం, ఆనందంతో పాఠశాల ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది.ఈ సందర్భంగా విద్యార్థులకు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని ఉపాధ్యాయులు వివరించారు. పండుగలు కేవలం వేడుకలకే పరిమితం కాకుండా మన సంస్కృతి, ఆచార వ్యవహారాలను భావితరాలకు పరిచయం చేసే వేదికలని తెలిపారు. బతుకమ్మ పండుగ ప్రకృతితో మానవ జీవితానికి ఉన్న అనుబంధాన్ని చాటిచెబుతుందని, పూలను పూజించడం ద్వారా ప్రకృతి పట్ల గౌరవభావాన్ని పెంపొందించుకోవచ్చని పేర్కొన్నారు. విద్యార్థుల్లో పండుగల పట్ల ఆసక్తిని పెంపొందించడంతో పాటు సామాజిక ఐక్యత, సాంస్కృతిక విలువలు, సంప్రదాయాల పట్ల అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రతినిధులు తెలిపారు. చదువుతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం ద్వారా వారిలో సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. సంప్రదాయబద్ధంగా, ఆనందోత్సాహాల మధ్య జరిగిన ఈ వేడుకలు విద్యార్థుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. పండుగ విశిష్టతను తెలుసుకుంటూ విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి వేడుకల్లో పాల్గొనడంతో కార్యక్రమం సందడిగా ముగిసింది.

కాంగ్రెస్ ఎంఎల్సీ సన్నాహక సమావేశం విజయవంతం : నూతి, నాగండ్ల



నిత్యం నిఘా, ఖమ్మం, అక్టోబర్ 10 : ఖమ్మం – నల్గొండ –వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, అర్బన్ జిల్లా అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి ల ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత జాతిపిత మహాత్మా గాంధీ, భారత దేశ మొట్ట మొదటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ చిత్ర పటాలకు పూల మాలలు వేసి అనంతరం మన తెలంగాణ రాష్ట్రీయ గీతాన్ని, జాతియ గీతాన్ని ఆలపించి సమావేశం ప్రారంభించారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు , రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి , శాసనసభ సభ్యులు మట్టా రాగమయిదయానంద్, మాలోత్ రాందాస్ నాయక్ , కోరం కనకయ్య, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రేణులు అందరు కంకణ బద్దులై పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములై పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి ని గెలిపించాలని శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య, మాజీ శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరావు, బాలసాని లక్ష్మీనారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, హస్తకలల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు రాంరెడ్డి గోపాలరెడ్డి, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, టి పి సి సి ప్రధాన కార్యదర్శి బేబీ స్వర్ణకుమారి, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భానోత్ బాలాజీ నాయక్, రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వడ్డెబోయిన నరసింహారావు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి అంజనీ కుమార్,జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిపాటి వెంకయ్య, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ మానుకొండ రాధాకిశోర్, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, బొడ్డు బొందయ్య, పుచ్చకాయల వీరభద్రం, మొక్క శేఖర్ గౌడ్, సయ్యద్ హుస్సేన్, అనిఫ్, విప్లవ కుమార్, యాసిన్, జిల్లా, నగర కాంగ్రెస్ కమిటి కార్యవర్గ సభ్యులు, బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన శ్రేణులకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, అర్బన్ జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి లు ధన్యవాదాలు తెలిపారు.

రామసహాయం సురేందర్‌రెడ్డికి మంత్రి పొంగులేటి జన్మదిన శుభాకాంక్షలు

నిత్యం నిఘా, ఖమ్మం, అక్టోబర్ 10 :
వరంగల్ మాజీ ఎంపీ, తమ సమీప బంధువు రామసహాయం సురేందర్‌రెడ్డికి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఖమ్మం నగరంలోని సురేందర్‌రెడ్డి నివాసానికి మంత్రి పొంగులేటి వెళ్లారు. తన వియ్యంకుడు, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డితో కలిసి సురేందర్‌రెడ్డికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



నిత్యం నిఘా
తెలుగు దినపత్రిక

జాతీయ అథ్లెటిక్స్ పోటీల్లో అక్షయకు రజత పతకం



నిత్యం నిఘా, కేశంపేట, అక్టోబర్ 10 : జాతీయ అంతర్ జిల్లాల జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో కేశంపేటకు చెందిన విద్యార్థిని అక్షయ ప్రతిభ చాటింది. శనివారం సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన 600 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానం సాధించి రజత పతకాన్ని గెలుచుకుంది.అక్షయ రాజేంద్రనగర్ బ్రాంచ్‌కు చెందిన పాలమాకుల మహాత్మా జ్యోతి బాపూలే గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతోంది. చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి కనబరుస్తూ అథ్లెటిక్స్‌లో రాణిస్తోంది. ఇటీవల ఎస్‌జీఎఫ్ క్రీడల్లోనూ ప్రతిభ కనబరిచిన ఆమె, తాజాగా జాతీయ స్థాయి పోటీల్లో పతకం సాధించి తన సత్తా చాటింది.అక్షయ సాధించిన విజయంపై పాఠశాల ప్రిన్సిపాల్ జి. అనిత, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

మాట నిలబెట్టుకున్న 22వ వార్డు కౌన్సిలర్ లంక లక్ష్మీకాంత్ రెడ్డి

- ఏళ్ల తరబడి నీటి కష్టాలకు విముక్తి.. ప్రతి ఇంటికీ తాగునీరు



నిత్యం నిఘా, వికారాబాద్, అక్టోబర్ 10 : వికారాబాద్ పట్టణంలోని 22వ వార్డులో ఏళ్ల తరబడి కొనసాగుతున్న నీటి సమస్యకు కౌన్సిలర్ లంక లక్ష్మీకాంత్ రెడ్డి కృషితో పరిష్కారం లభించడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఇంటికీ నీరు అందించాలనే లక్ష్యంతో ఆయన చేసిన కృషి ఫలించిందని, ఇచ్చిన మాటను ఇంత త్వరగా నిలబెట్టుకోవడం అభినందనీయమని ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఎక్కడైతే నీటి సమస్యను పరిష్కరిస్తానని మాట ఇచ్చారో, అక్కడే నీటి తొట్టెలను ఏర్పాటు చేయించి ప్రజలకు నీటి సౌకర్యం కల్పించడం ఆయన చిత్తశుద్ధికి నిదర్శనమని స్థానికులు పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న సమస్యకు పరిష్కారం చూపినందుకు లంక లక్ష్మీకాంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

షాబాద్‌లో MDMA డ్రగ్స్ పట్టివేత

- రూ.2 లక్షల విలువైన MDMA స్వాధీనం ఇద్దరు అరెస్ట్
- విద్యార్థులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులే లక్ష్యంగా విక్రయాలు
- బెంగళూరుకు చెందిన మరో వ్యక్తి కోసం పోలీసుల గాలింపు



నిత్యం నిఘా, షాబాద్, అక్టోబర్ 10 : యువతను లక్ష్యంగా చేసుకుని సాగిస్తున్న మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. షాబాద్‌లో MDMA డ్రగ్స్ తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను చేవెళ్ల జోన్ SOT, షాబాద్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో అరెస్ట్ చేశారు. వారి నుంచి 13.97 గ్రాముల MDMA, మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన డ్రగ్స్ విలువ సుమారు రూ.2 లక్షలుగా పోలీసులు అంచనా వేశారు.

రహస్య ఆపరేషన్‌తో పట్టివేత

ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి ఆదేశాల మేరకు, డీసీపీ యోగేష్ గౌతమ్ పర్యవేక్షణలో, అదనపు డీసీపీ జహంగీర్ మార్గదర్శకత్వంలో ఈ ఆపరేషన్ చేపట్టారు. షాబాద్‌లోని నాగరకుంట చౌరస్తా సమీపంలోని టీ–టైమ్ వద్ద విశ్వసనీయ సమాచారంతో తనిఖీలు నిర్వహించి ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయిన వారిని మీర్జాగూడలోని ఇంద్రారెడ్డి నగర్ కాలనీకి చెందిన మారమ్ వంశీ రెడ్డి (23), బీరా ప్రవీణ్ కుమార్ (28)గా గుర్తించారు.

గ్రాముకు రూ.3 వేల చొప్పున కొనుగోలు

పోలీసుల ప్రాథమిక విచారణ ప్రకారం, బెంగళూరుకు చెందిన స్టీఫెన్ అనే వ్యక్తి నుంచి సుమారు 14 గ్రాముల MDMAను గ్రాముకు రూ.3,000 చొప్పున మొత్తం రూ.42 వేలకు కొనుగోలు చేసినట్లు నిందితులు వెల్లడించారు. మొకిల, కోకాపేట, నానక్‌రామ్‌గూడ ప్రాంతాల్లోని విద్యార్థులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు విక్రయించేందుకు డ్రగ్స్ తీసుకొస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ వ్యవహారంలో స్టీఫెన్ పాత్రపై దర్యాప్తు కొనసాగుతుండగా, అతని కోసం పోలీసులు గాలిస్తున్నారు.

NDPS చట్టం కింద కేసు నమోదు

నిందితుల నుంచి రెండు రెడ్‌మి మొబైల్ ఫోన్లు, ఒక కీప్యాడ్ ఫోన్‌తో పాటు MDMAను స్వాధీనం చేసుకున్నారు. NDPS చట్టం, 1985లోని సెక్షన్ 8(c) రెడ్‌విత్ 22(c) కింద కేసు నమోదు చేసి తదుపరి చర్యలు చేపట్టారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలపై నిరంతరం నిఘా కొనసాగిస్తున్నామని, డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియజేయాలని అధికారులు కోరారు.

పని చేసే వారికే పట్టం

- ప్రలోభాలకు లొంగని ఆర్టిసి కార్మికులు
- విజయం బాధ్యతను మరింత పెంచింది
- ఎంప్లాయీస్ యూనియన్ అభినందన సభలో బాగం



నిత్యం నిఘా, ఖమ్మం, అక్టోబర్ 10 : ఆర్టిసి కార్మికులు పని చేసే వారికే పట్టం కట్టారని తమ పక్షాన కష్ట కాలంలో ఎవరు నిలబడ్డారో ఎవరు హక్కుల కోసం పోరాడారో వారికే గుర్తింపు ఎన్నికల్లో ఓటు వేశారని సిపిఐ జాతీయ సమితి –సభ్యులు బాగం హేమంత రావు తెలిపారు. అధికార పార్టీకి తొత్తు సంఘాలు ఎన్ని ప్రలోభాలకు గురి చేసిన కార్మికులు లొంగలేదని ఆయన తెలిపారు. శుక్రవారం జరిగిన ఆర్టిసి గుర్తింపు సంఘం ఎన్నికల్లో విజయం సాధించిన ఎంప్లాయీస్ యూనియన్ కూటమి అభినందన సభ శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రావి శివరామకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన హేమంతరావు మాట్లాడుతూ అనేక దశాబ్దాల ఆర్టిసి చరిత్రలో అప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో మొదలు ఇప్పటి వరకు అధికార పార్టీ ఏనాడు ఆర్టిసి గుర్తింపు ఎన్నికల్లో జోక్యం చేసుకోలేదన్నారు. ఏకంగా రాష్ట్ర క్యాబినెట్ ఏర్పాటు చేసి కార్మికులను వంచించిన ఒక నాయకున్ని అడ్డుపెట్టుకుని సొంత సంఘాన్ని సైతం పక్కకు నెట్టి కాంగ్రెస్ పార్టీ అడ్డదారిన ఓ తొత్తు సంఘానికి గుర్తింపునిచ్చేందుకు ప్రయత్నించిందన్నారు. మంత్రులు, ఎంఎల్ఎలు, పిసిసి అధ్యక్షుడు సైతం ప్రచారంలో పాల్గొన్న కార్మికులు మాత్రం పనిచేసే సంఘానికి గుర్తింపు నిచ్చారన్నారు. 50 శాతానికి పైగా ఓట్లు తెచ్చుకుని ఆర్టిసి ఎంప్లాయీస్ యూనియన్ కూటమి విజయ ఢంకా మోగించిందని ఈ –విజయం యూనియన్ బాధ్యతను మరింత పెంచిందని హేమంతరావు తెలిపారు. ప్రతి రీజియన్కు కోట్ల రూపాయలను వెదజల్లారని ప్రలోభం తారాస్థాయికి చేరిన కార్మికులు నిష్పక్షపాతంగా ఓటు వేశారని ఆయన తెలిపారు. ప్రధానంగా ఆర్టిసిని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను సజావుగా కార్మికులకు అన్యాయం జరగని రీతిలో విలీనం జరగాలని హేమంతరావు సూచించారు. కార్మికులకు అండగా సిపిఐ, ఏఐటియుసి పనిచేస్తాయని –ఆయన తెలిపారు. సభ అనంతరం సిపిఐ, ఏఐటియుసి నాయకులు ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, –ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి పాటి అప్పారావు, రీజియన్ అధ్యక్ష, కార్యదర్శులు –బిఎస్ రెడ్డి, పిల్లి రమేష్, సిపిఐ, ఏఐటియుసి, ఎంప్లాయీస్ యూనియన్ కూటమి నాయకులు మహ్మద్ సలాం, –శింగు నర్సింహారావు, తోట రామాంజనేయులు, అనిత, గాదె లక్షి నారాయణ, ఎల్ఆర్కేరావు, బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

12న ఖమ్మంలో మున్నూరు కాపు సంఘం నేతలు ఆత్మీయ సమ్మేళనం



నిత్యం నిఘా, ఖమ్మం, అక్టోబర్ 10 : తెలంగాణ రాష్ట్రంలో బీసీ వర్గాల్లో అత్యధిక జనాభా కలిగిన మున్నూరు కాపు సామాజిక వర్గానికి సరైన రాజకీయ ప్రాతినిధ్యం దక్కడంలో తీవ్ర అన్యాయం జరుగుతోందని సంఘం నూతన జిల్లా అధ్యక్షులు శీలంశెట్టి వీరభద్రం , సంఘం నాయకులు కొత్తా సీతారాములు ఆవేదన వ్యక్తం చేశారు . ఖమ్మం జిల్లా మున్నూరు కాపు సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం , విస్తృత స్థాయి ఆత్మీయ సమ్మేళనాన్ని ఈ నెల 12వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు ఖమ్మంలోని మున్నూరు కాపు హాస్టల్ (బాలుర వసతి గృహం) ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు సంఘ నాయకులు వెల్లడించారు . ఈ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను శనివారం జరిగిన మీడియా సమావేశంలో వారు వెల్లడించారు . ఉమ్మడి రాష్ట్రం నుండి కేబినెట్‌లో మున్నూరు కాపులకు ప్రాతినిధ్యం ఉండేదని , కానీ ప్రస్తుత ప్రభుత్వంలో తగిన ప్రాధాన్యం లభించకపోవడం విచారకరమని పేర్కొన్నారు . రాబోయే రోజుల్లో తమ సామాజిక వర్గానికి రాజకీయంగా , చట్టసభల్లో , కేబినెట్‌లో తగిన గుర్తింపు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . రాజ్యసభ సభ్యులు , సంఘ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర సారథ్యంలో ఒకే కులం – ఒకే సంఘం అనే నినాదంతో సమైక్యంగా ముందుకెళ్తున్నామని తెలిపారు . ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా శీలంశెట్టి వీరభద్రం , ప్రధాన కార్యదర్శిగా దేవేందర్ , కోశాధికారిగా మండూరు పూర్ణచందర్ రావు తో పాటు నూతన జిల్లా కమిటీని ఏకాభిప్రాయంతో ఎన్నుకున్నట్లు వివరించారు . ఈ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారంతో పాటు మహిళా , యూత్ , టౌన్ , రైతు , కార్మిక అనుబంధ సంఘాలను కూడా అదే రోజున ప్రకటించనున్నట్లు చెప్పారు . పార్టీలకు అతీతంగా జిల్లాలోని ఐదు నియోజకవర్గాల పరిధిలోని మున్నూరు కాపు బంధువులు , ప్రజాప్రతినిధులు , నాయకులు వేలాదిగా తరలివచ్చి ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు . మన హక్కుల పరిరక్షణ , యువతకు ఉపాధి , విద్యావకాశాలు , సామాజిక ఐక్యత సాధన కోసం ప్రతి ఒక్కరూ ఈ సమ్మేళనంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు . విలేకరుల సమావేశంలో కాపు సంఘం నాయకులు కొత్తా సీతారాములు , ఏ. గాంధీ , తోట రామారావు , మెంతుల శ్రీశైలం , పారా నాగేశ్వరరావు , పొన్నం వెంకటేశ్వర్లు , హన్మంత రావు , ఏ. ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు .

ప్రజా రక్షణలో నిజమైన స్ఫూర్తి...

- ఉత్తమ ప్రతిభకు 'కలిన సేవా పథకం' పురస్కారం!
- శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా నిరంతరం శ్రమిస్తున్న ఆదర్శ సీఐ
- ఎస్పీ రోహిత్ రాజ్ చేతుల మీదుగా 'కలిన సేవా పథకం' అవార్డు స్వీకరించిన ఏడూళ్ల బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు పై "నేటి శుభోదయ" ప్రత్యేక కథనం



నిత్యం నిఘా, పినపాక, అక్టోబర్ 10 : సమాజంలో శాంతిభద్రతలు సక్రమంగా ఉన్నాయంటే, ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నారంటే దానికి వెనుక ఎందరో పోలీసు అధికారుల నిస్వార్థ సేవలు ఉంటాయి. అలాంటి కోవకే చెందుతారు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు. తన పరిధిలోని పోలీస్ స్టేషన్లను సమన్వయం చేస్తూ, క్షేత్రస్థాయిలో ప్రజలకు భరోసా కల్పిస్తున్న ఆయన... తన సమర్థవంతమైన విధి నిర్వహణకు గాను ఇటీవల ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకున్నారు.

ఎస్పీ రోహిత్ రాజ్ చేతుల మీదుగా 'కలిన సేవా పథకం' అవార్డ

నేరాల కట్టడిలో, క్లిష్టమైన కేసుల దర్యాప్తులో శాంతిభద్రతల పరిరక్షణలో సీఐ వెంకటేశ్వర్లు ప్రదర్శించిన అంకితభావం, ధైర్యసాహసాలను గుర్తించిన పోలీస్ శాఖ ఆయనను అరుదైన పురస్కారంతో గౌరవించింది. ఇటీవల జరిగిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ చేతుల మీదుగా సీఐ వెంకటేశ్వర్లు 'కలిన సేవా పథకం' అవార్డును ఘనంగా అందుకున్నారు. ఈ సందర్భంగా తోటి అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు ఆయనను అభినందించారు.

శాంతిభద్రతల పరిరక్షణలో ముందు చూపు :

ఏ సర్కిల్ పరిధిలోనైనా అశాంతి తలెత్తకుండా, ప్రజల మధ్య సఖ్యత చెడిపోకుండా చూడటంలో సీఐ వెంకటేశ్వర్లు ఎప్పుడూ ముందుంటారు.నిరంతర నిఘా: పండుగలు, రాజకీయ వేడుకలు, ప్రత్యేక కార్యక్రమాల సమయంలో పక్కా ప్రణాళికతో బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షిస్తారు.ముందస్తు చర్యలు: అసాంఘిక శక్తుల కదలికలపై నిఘా ఉంచి, ఎక్కడైనా చిన్నపాటి ఉద్రిక్తతలు తలెత్తితే వెంటనే స్పందించి సమస్యను సద్దుమణిగిస్తారు.

నేరాల దర్యాప్తులో ప్రత్యేక శైలి:

సమాజంలో నేరాలు జరిగినప్పుడు, బాధితులకు త్వరితగతిన న్యాయం చేకూర్చడంలో వెంకటేశ్వర్లు ప్రత్యేకత చాటుకుంటున్నారు. దొంగతనాలు, మోసాలు లేదా ఇతర తీవ్రమైన కేసులు నమోదైనప్పుడు క్షుణ్ణంగా దర్యాప్తు జరిపి, సాంకేతిక పరిజ్ఞానాన్ని, క్లూస్ టీమ్ సహకారాన్ని సద్వినియోగం చేసుకుంటారు.కోర్టు విచారణ పర్యవేక్షణ: నేరస్థులకు చట్టపరంగా సరైన శిక్ష పడేలా పక్కా సాక్ష్యాధారాలతో చార్జ్‌షీట్‌లు దాఖలు చేయడంలో తన సిబ్బందిని ఎల్లప్పుడూ అప్రమత్తం చేస్తుంటారు.

4. ఫ్రెండ్లీ పోలీసింగ్ – ప్రజలతో మమేకం

"ప్రజల కోసం పోలీసులు" అనే నినాదానికి సీఐ వెంకటేశ్వర్లు నిజమైన అర్థం చెబుతున్నారు. స్టేషన్‌కు వచ్చే ప్రతి బాధితుడి సమస్యను సానుకూలంగా విని, చట్టపరంగా తక్షణ సహాయం అందేలా చూస్తారు.యువతలో అవగాహన: విద్యార్థులకు సైబర్ నేరాలు, డ్రగ్స్ వ్యతిరేక అంశాలు, వాటి వల్ల కలిగే నష్టాలు చట్టాలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తూ చైతన్యం తెస్తున్నారు.

వలస ఆదివాసి గ్రామాలకు భరోసా!



వలస ఆదివాసి గ్రామ ప్రజలకు దిశా నిర్దేశం చేస్తూ తప్పుడు మార్గాల వైపు దృష్టి సారించకుండా అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండే విధంగా ఆదివాసి యువతకు క్రీడ సామాగ్రి, చదువుపై ఆసక్తి కలిగించే విధంగా అనేక అవగాహన కార్యక్రమాలు చేపట్టారు.

రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన :

రోడ్డు ప్రమాదాల నివారణకు సిఐ వెంకటేశ్వర్లు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. తన సర్కిల్ పరిధిలోని వాహనదారులకు, యువతకు నిరంతర రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన కల్పిస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీటు బెల్టు పెట్టుకోవాలని, మద్యం తాగి వాహనం నడిపితే జరిగే నష్టాలను డ్రైవర్లకు వివరిస్తున్నారుసొంత కుటుంబానికి తక్కువ సమయం కేటాయిస్తూ, సమాజమే కుటుంబంగా భావించి నిత్యం ప్రజల రక్షణ కోసం తపిస్తున్న సీఐ వెంకటేశ్వర్లు లాంటి అధికారులకు 'కలిన సేవా పథకం' లభించడం వారి సేవలకు తగిన గుర్తింపు. ఇలాంటి పురస్కారాలు మరింత మందికి బాధ్యతాయుతంగా పనిచేసేలా స్ఫూర్తినిస్తాయి.

Printed, Published and Owned by Bura Nagesh Goud, on behalf of Amulya Publications & Printers Graphics, Editor - Bura Nagesh Goud, is responsible for news selection under PRB act prgi.gov.in RNI. TGTEL/25/A1665, # 5-11-1014/A, Naim Nagar, Hanamkonda, Warangal, Telangana, India - 506009, Cell : 9441974025, 9440170543 Email:nityamnigha.acs@gmail.com